అన్ని చర్మవ్యాధులకు
తామరమందునే
వాడండి!

# ఆంధ్రపత్రిక

అన్ని నొప్పులకు
60 సంవత్సరములుగా పేరొందినది
AMRUTANJAN

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 123 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 2-8-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

# 80 లక్షలు ఇచ్చినా బుడమేరు రిజర్వాయిర్ కట్టరేమని ఆశ్చర్యం

## జడ్చర్ల నుంచి నల్గొండ మీదుగా కొత్తగూడెమునకు రైలుమార్గం

### కేంద్రం ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జులై 31: జడ్చర్లనుంచి నల్గొండ మీదుగా కొత్తగూడెమునకు రైలుమార్గం వేయాలని రైల్వే శాఖ ఆలోచిస్తున్నట్లు, ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణరావు యివాళ శాసనసభలో తెలియజేశారు.

గదగ్-కొత్తగూడెం మార్గాన్ని నల్గొండమీదుగా, మాచర మార్గానికి కలపాలని రైల్వేశాఖను అర్థించామని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

## బర్మా ప్రాంతాల ఆక్రమణ

### పెకింగ్‌తో సంతనాలు

రంగూన్, జులై 31: [illegible] భాగంలోని "వా" [illegible] తెగ బలాలు ప్రవేశించి [illegible] ప్రభుత్వంతో బర్మా [illegible] జరుగుతున్నది. [illegible] పరిహద్దువద్ద జరుగు [illegible] లను ప్రభుత్వం [illegible] న్నది.

[illegible] లలో బర్మా [illegible] ంద్రీకరించి [illegible] తాంతాలలో రక్షక [illegible] నుకుంటున్నది.

[illegible] బాస్వే మంత్రి [illegible] సైనికాధికారులను [illegible] రని ప్రచురితమైన [illegible] ప్రకటన ఖండిం [illegible] దుకు పరిహారం [illegible] పాదు ప్రభుత్వం, [illegible] వైద్యులను బర్మా [illegible] ంచి ఉపసంహరించే అం [illegible] ఉభయ ప్రభుత్వాలమధ్య రాయ [illegible] పాటుతున్నాయి."

బర్మా ప్రభుత్వం, పరిస్థితి తీవ్ర [illegible] అంగీకరించింది కాని యీ పంథను "శత్రువు" పత్రిక జాసినంతి [illegible] గా లేదని యీ ప్రకటనలో [illegible]

## రష్యాబలాల అంచనాలు అత్యుక్తులు

### అమెరికన్ సర్వసైన్యాధిపతి భావం

వాషింగ్టన్, ఆగస్టు 1:— రష్యా, ఇతర కమ్యూనిస్టుదేశాల యుద్ధ బలసంపదలను గురించి అందరాలు మరీ ఎక్కువ వేస్తున్నారనీ రష్యా వైమానికబలం, స్వయంచోదితాస్త్రాల వృద్ధి, పదాతిదళాలను గురించి చెప్పే వివరాలలో అత్యుక్తున్నాయనీ, అమెరికా సెనేట్ సైనిక పరిశీలన సంఘంలో సర్వసైన్యాధిపతి అడ్మిరల్ రాడ్‌ఫర్డ్ [illegible]

కొన్ని విమానాలు, దూరయానం చెయ్యగల స్వయంచోదితాస్త్రాల అభివృద్ధికి సెనేట్ సంఘం మూచించినంత వ్యయం అవసరం అనీ, అవే విమానాలను ఎన్నో నిర్మించేకంటె, అంతకంటే మంచి విమానాలను కనిపెట్టడంలో ఆ ధనాన్ని వినియోగించడం మేలనీ శ్రీ రాడ్‌ఫర్డ్ అన్నారు.

[ప్రభుత్వం వద్దంటున్నా విషయ ఈ పరిశీలక సంఘం విమానాల నిర్మాణం కోసం కొన్నికోట్ల డాలర్లు అదనపు వ్యయానికి కేటాయించాలని సూచించింది.]

## ఆందోళన లేక ప్రదేశాలను కోల్పోతున్నామనే బెంగవద్దు

### బీహార్ ప్రాంతాల బదిలీ బిల్లుపై శ్రీ దాతార్ ప్రసంగం

న్యూఢిల్లీ, జులై 31: "ఆందోళన లేయి నిశ్చలంగా తాము కొన్ని ప్రాంతాలను "కోల్పోతున్నాము" అని బీహార్ సభ్యులు ఎంత మాత్రం భావించరాదు." అని బీహార్, పశ్చిమబెంగాల్ బిల్లుపై రాజ్యసభలో రెండురోజులు జరిగిన చర్చకు జవాబు చెప్తూ కేయాంగ వ్యవహారాలమంత్రి శ్రీ బి. యన్. దాతార్ చెప్పారు.

ఈ బిల్లును (ప్రదేశాల బదిలీ) ఉభయ సభల సభ్యులతో ఏర్పాటైన ఒక సంయుక్త పరిశీలక సంఘానికి పంపాలనీ లోక్‌సభ చేసిన సిఫార్సులను రాజ్యసభ ఆమోదించింది.

[illegible] ప్రభుత్వం, [illegible] పరిస్థితి తీవ్రత [illegible] అంగీకరించింది కాని యీ పంథను "శత్రువు" పత్రిక జాసినంతి [illegible] గా లేదని యీ ప్రకటనలో [illegible]

[illegible] ఇతర ప్రాంతాలకు [illegible] ఒక విధంగా పరిష్కరించుకుని పోగలుగుతున్నారు. కాని బెంగాలీలు ఏ ఒరిస్సాలోనో, లేక దక్షిణదేశంలోనో ఆ విధంగా యిమడలేక పోతున్నారు. కాబట్టి ఈ కరణాదులకు పునరావాస సౌకర్యాలు చూపటానికి బిల్లుగా బెంగాల్ కొంత ప్రదేశాన్ని కోరుతున్నది. ఆ విధంగా యివ్వటం సజావుగా వుంటుంది.

శ్రీ బి. సి. ఘోష్ (సి. ఎస్. పి. స. బెంగాల్): బీహార్ ప్రాంతాలను దయాధర్మ భిక్షగా ఇవ్వమని బెంగాల్ యాచించటం లేదు. వాస్తవ అంశాలతో పాటు శరణార్థుల పునరావాస కార్యక్రమాలకు బెంగాల్ రాష్ట్రానికి అధికంగా జరగాలి. చాలామంది బెంగాలీలు ఇతర ప్రాంతాలకు వెళ్లారు. స్వతంత్ర పాయదారులు కొత్త పరిసరాలలో సుఖపడుగా యిమడలేక పోతలంటల్లా వారు మూర్తం యితరత్రా పోవటానికి తటపటాయించారు. కాబట్టి వారికి వసతి చూపించాలి.

శ్రీ హెచ్. యన్. కుంజ్రూ:— బీహార్, పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల బదిలీకి సంఘం చేసిన సిఫార్సు కంటె మరొక ఉత్తమ పరిష్కారమార్గం లేదు; రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫార్సులకు అనుగుణంగా బెంగాల్‌కు బదలాయించిన ప్రాంతాలలోని అధికసంఖ్యాలు యీ మార్పుకు విముఖులుగా ఉన్నారనీ, యిది ప్రజాస్వామికానికి విరుద్ధమనీ కొందరు వాదిస్తున్నారు. ప్రతి స్వల్ప మార్పుకు ప్రజాభిప్రాయాన్ని సేకరించమంటే పత్రికలలో మనం ఒక్క అంశంగా మీరు కూడా ముందు ముందు పోతే ము. ప్రజలు సమాజంగా మార్పులు అంగీకరించరు.

## రష్యాతో సంతనాలు

### అమెరికన్ సర్వసైన్యాధిపతి అడ్మిరల్ రాడ్‌ఫర్డ్ అభిప్రాయం

కానవసభలో కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, మొదట్లో అడిగిన ఆరు కొత్త రైలుమార్గాలలో ఒక్కటికూడా రైల్వేశాఖ యింతమటుకు ఆమోదించలేదని తెలియజేశారు.

హైదరాబాదు ప్రభుత్వం అడిగిన ఆ ఆరు కొత్తమార్గాలు యివి:

(1) రామగుండం-నిజాంబాదు. (2) గదగ్ నుంచి రాయచూరు గద్వాల మీదుగా కొత్తగూడెం. (3) జాల్నా నుంచి భీర్, ఉస్మానాబాదు, అక్కడి నుంచి పాలూరుదాకా. (4) ఆదిలాబాదు-రాజూరా. (5) మాచర్ల-నల్గొండ హైదరాబాదు. (6) వాడి-బీజాపూరు.

1954 అక్టోబరులో మరో 11 మార్గాలు సూచిస్తూ, ప్లానింగు కమీషనుకు విజ్ఞాపన పంపడమైనది.

ఆ 11 మార్గాలు ఇవి. (1) జడ్చర్ల-ఖమ్మం. (2) మంచిర్యాలకు సంగారెడ్డి-సిద్దాపూరు, మాన్వి, అలంపూరు. (3) నిజాంబాదు-రామగుండం. (4) కరీంనగరం-పెద్దపల్లి. (5) హైదరాబాదు-నల్గొండ. (6) నల్గొండ-మహబూబాబాదు. (7) నల్గొండ-ఆలేరు. (8) రాయచూరు-జిల్లెస్‌గర్. (9) నడుగుండి-కొడికర్-పోలూపూరు, పాపూరు అందోల్, బిజాపూరు. (10) పాపూరు-యాదగిరి. (11) పైద్‌పూరు, నక్కల్, శ్రీరామనగర్.

వీటిల్లో ఏబిక్కమార్గం ఇంతవరకూ మంజూరు కాలేదు.

నిజాంరైల్వేను కేంద్ర రైల్వేతో విలీనంచేసేముందు, నిజాంరైల్వే ఆస్తిపాస్తులవిషయం గుర్తుంచుకుని, రాష్ట్రానికి కొత్తమార్గాలు మంజూరు చేయవలసిందిగా అడిపాదడిపా రైల్వేశాఖను అడుగుతూనే ఉన్నాము" అని డా॥ రామకృష్ణరావు చెప్పారు.

## జపాన్‌కు చెందిన దీవులు

### ఒప్పగించాలని రష్యాకు పరతు

మాస్కో, జులై 31: హాక్కైడోకు ఉత్తరాన ఉన్న రెండు చిన్నదీవులనూ జపాన్‌కు తిరిగి ఒప్పగించాలనీ, రష్యాలో నిర్బంధంలోఉన్న జపానీ ఖైదీలందరినీ విడుదల చెయ్యాలనీ, రష్యాతో సత్సంబంధాల ఏర్పాటుకు తమ పరతులని, జపాన్ విదేశాంగ మంత్రి రష్యా విదేశాంగ మంత్రికి తెలియపరిచారు.

జపాన్-రష్యా సంబంధాలపై విదేశ మంత్రుల సమావేశాలు నిన్న ఇక్కడ ప్రారంభమైనాయి.

రష్యా విదేశాంగమంత్రి శ్రీ షెపీలొవ్ ప్రసంగాన్ని బట్టి ఈ పరతులపై రష్యా వైఖరి ఏమీ మారలేదే అని జపాన్ ప్రతినిధి ఒకరు అన్నారు.

## తీవ్రచర్యలకు అమెరికా వైముఖ్యం?

వాషింగ్టన్, ఆగస్టు 1: మధ్యప్రాచ్య పరిస్థితి గురించి విషమంగా ఉన్నందువల్ల బ్రిటన్ ఫ్రాన్సుల మాదిరి అమెరికా కూడా ఈజిప్టుపట్ల కఠిన వైఖరి అవలంబించాలని బ్రిటిష్ ప్రధాని శ్రీ ఈడెన్, ఫ్రెంచి ప్రధాని శ్రీ గై మొలే స్వయంగా లేఖలద్వారా అమెరికా అధ్యక్షులకు శ్రీ ఐసెన్‌హోవర్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.

అమెరికాలోని ఫ్రెంచి రాయబారి స్వయంగా రెండు లేఖలను ఒకటి అధ్యక్షులకు, మరొకటి లండన్‌కు బయలు దేరుతున్న శ్రీ డలెస్‌కు విమానాశ్రయంవద్దా అందచేశారట.

## అగస్టు 1 నాడైనా పని ప్రారంభం చేయండని కేంద్ర ఆదేశం

### మళ్ళింపు పథక ఫలితం తేలనిదే మరేపనీ సాధ్యంకాదని రాష్ట్ర ప్రభుత్వ సమాధానం

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 1: 'కనీసం ఆగస్టు 1 తేదీ నాటికైనా బుడమేటి రిజర్వాయరు నిర్మాణానికి ఉపక్రమిస్తారని ఆశిస్తున్నాము' అని కేంద్ర ప్రభుత్వం కోరగా, రాష్ట్ర ప్రభుత్వం, అది ప్రస్తుతం సాధ్యమయ్యే పనికాదని, నిరాకరించింది.

కేంద్రప్రభుత్వం బుడమేటి మొత్తం పథకానికి క్రితం అక్టోబరులోనే 80 లక్షలు మంజూరు చేసినప్పటికి రిజర్వాయరు నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వం ఎందుకు ఉపక్రమించదో అర్థం కావడం లేదు. అని కేంద్ర ప్రభుత్వం తమ లేఖలో ఆశ్చర్యం వెల్లడించింది.

కేంద్ర ప్రభుత్వంనుంచి కొన్నివారాల క్రితమే, బుడమేటి రిజర్వాయరు నిర్మాణానికి సంబంధించినలేఖ వచ్చిందట. ఇటీవలనే కంపుస్థాపన అయిన మళ్ళింపు పథకం ఫలితాలు ఎలా ఉంటాయో తెలియాలి. అని తెలియనిదే, వెంటనే రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోలేము అని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం పంపినట్లు తెలిసింది.

లోక్‌సభలో ప్రజాప్రతినిధులు పెట్టిన ప్రశ్నలకు సమాధానాలు [illegible] రాష్ట్రంలోని వివిధ ప్రజాసంస్థలు పంపిన విజ్ఞప్తులు గురించి, కేంద్రం వ్రాసిన లేఖలలో ప్రస్తావించడం జరిగింది.

### డబ్బు మంజూరు చేశారని ఆశ్చర్యం!

ఇందుకు ఆంధ్రప్రభుత్వం పంపిన సమాధానంలో, పథకాలు అందనాలు లేని పథకానికి కేంద్రప్రభుత్వం అప్పు ఎలా మంజూరుచేసిందో మాకు అర్థం కావడంలేదని ఆశ్చర్యం వెల్లడించిందట. ఇంకా జోలెడంత దర్యాప్తు జరగవలసి ఉన్నది. భారత ప్రభుత్వం ఆశించినంత వేగంగా, ఈపథకాన్ని అమలు జరపడం సాధ్యం కాదు అని ఆంధ్ర ప్రభుత్వం ఆ సమాధానంలో స్పష్టం చేసినట్లు తెలిసింది.

బుడమేటి రిజర్వాయరు పథకానికి సంబంధించిన అన్ని విషయాలను దర్యాప్తుచేసి నివేదిక సమర్పించాలని, ఆంధ్ర ముఖ్యమంత్రి వర్గం, చీఫ్ ఇంజనీరును కోరగా, ఆయన ఈ పథకానికి సంబంధించిన కొన్ని సాంకేతిక విషయాలపై నివేదిక సమర్పించమని అడిగినట్లే చీఫ్ ఇంజనీరును కోరారు.

ఆంధ్ర మంత్రివర్గం, యీ రిజర్వాయరు పథకాన్ని చర్చించాలని అనేక మంత్రివర్గ సమావేశాలకు చర్చనీయాంశంగా నిర్ణయించుకొన్నా, చీఫ్ ఇంజనీరు నివేదిక రావందున, ఎప్పటికప్పుడు వాయిదా వేయవలసి వచ్చింది. [illegible] కూడా యీ విషయం [illegible] పడినంతే ఆశ్చర్యమేమీ లేదు.

## సరిహద్దు పేచీలలో మధ్యవర్తిత్వం

### ఉపరాష్ట్రపతి నిరాకరణ

న్యూఢిల్లీ, జులై 31: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా బయలు దేరిన కొన్ని సరిహద్దు వివాదాలలో మధ్యవర్తిత్వం వహించటానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిరాకరించారని తెలుస్తున్నది.

మహారాష్ట్ర — గుజరాత్, మహారాష్ట్ర—కర్నాటక, కర్నాటక—కేరళ సరిహద్దులవిషయంలో తీర్పుచెప్పవలసినదిగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం, ఉపరాష్ట్రపతిని అభ్యర్థించింది.

రాజమండ్రి, జులై 31: గోదావరికి వరదలు వచ్చాయి. రైలువంతెన పైన నీరు యీరోజు 54 అడుగుల లోతు వున్నది. నిన్న 55 అడుగులు. 1953 ఆగస్టు 16 న 65 అడుగులవరకు వచ్చి పట్టణంలో చాలాచోటలు మునిగిన విషయం తెలిసినదే.

## బస్సులో పోలీసు ఉద్యోగుల ప్రవర్తన

### శ్రీ సంజీవయ్య మందలింపు

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 1: బస్సులలో, ముందరి సీట్లను సబ్ ఇన్‌స్పెక్టర్లకు ప్రత్యేకించి యివ్వడంవల్ల, బస్సులో, చట్టవిరుద్ధంగా ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించినా, పట్టుబడకుండా పోతున్నదని, మంత్రి శ్రీ సంజీవయ్య యిటీవల ఒక అద్భుతసంఘటనలో స్వానుభవంవల్ల తెలుసుకొన్నారు.

శ్రీ సంజీవయ్య ఆదోనినుండి ఎమ్మిగనూరు పోతుండగా, విపరీతంగా ప్రయాణీకులను ఎక్కించుకొని వెడుతున్న బస్సు ఒకటి ఆయన కంటపడింది. మంత్రి ఆ బస్సునెంటపడి, తిరిమి, తిరిమి చివరకు ఆపుచేశాను. తీరా చూస్తే, ఆ బస్సు ముందరిసీటులో చట్ట ఉల్లంఘనలను నివారించవలసిన సబ్ ఇన్‌స్పెక్టరే సాక్షాత్తు కూర్చునిఉండగా కూడా యింతమంది ప్రయాణికులతో బస్సు వెడుతుండడం మంత్రికి ఆశ్చర్యం కలిగించింది.

శ్రీ సంజీవయ్య, వెంటనే ఆ సబ్ ఇన్‌స్పెక్టరును పిలచి ఎందుకు, యింతమంది ప్రయాణీకులను యిందులో ఎక్కనివ్వాలు అని అడిగారు.

ఎక్కువమంది లేకపోతే వాళ్ళేమీ కన్పించడంలేదు అని సబ్ ఇన్‌స్పెక్టరు చెప్పాడట.

శ్రీ సంజీవయ్య కోపగించుకొని ఏమిటీకి అని గద్దించి అడిగేటప్పటికి, సబ్ ఇన్‌స్పెక్టరు ఆ పొరపాటు స్వీకరించి క్షమించండి అని ప్రాధేయపడ్డాడట.

ఆ బస్సులో 80 మందికి పైగా ఉన్నట్లు శ్రీ సంజీవయ్య కనుగొన్నారు. అంతేకాక బస్సును పరిశీలించి ఈ బస్సు చట్టవిరుద్ధంగా నడిచినట్లు అభిప్రాయం పొందాలని, సబ్ ఇన్‌స్పెక్టరు ప్రక్కనేకూడా కనుగొని, తనిఖీ సర్వ తీవ్రమవాలని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటును ఆదేశించారు.

## గోల్డ్‌కోస్టుతో విలీనానికి టోగోలాండ్ నిర్ణయం

### భారతసూచనకు సమితి ధర్మకర్తృత్వ సంఘం ఆమోదం

న్యూయార్కు, జులై 31: గోల్డ్‌కోస్టుకు స్వాతంత్ర్యం లభించగానే ఆదేశంతో విలీనం కావాలని బ్రిటిష్ టోగోలాండ్ జనవాక్య నిర్ధారణద్వారా చేసిన నిర్ణయాన్ని ఆమోదించాలంటూ భారత ప్రతినిధి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం ఆమోదించింది.

ధర్మకర్తృత్వంలోఉన్న దేశాలలో జనవాక్యనిర్ధారణ జరపడం కాని, స్వాతంత్ర్యం పొందడం కాని ఇదే మొదటిదేశం.

ధర్మకర్తృత్వసంఘం చేసిన తీర్మానాన్ని పైనవరంబరులో సమితి సర్వసభ్య సమావేశం ఆమోదించడం ఆనవరం.

ఇంతవరకూ బ్రిటిష్ ధర్మకర్తృత్వంలో ఉన్న బ్రిటిష్ టోగోలాండ్ ధర్మకర్తృత్వానికి ఇంతటితో అంతి మాతుంది.

ఇంతవరకూ ప్రజాభిప్రాయం పరిశీలించిన విధానం, జనవాక్య నిర్ధారణ జరిపిన పద్ధతి, సమితి పర్యవేక్షకులకు తీర్మానంలో ప్రశంస ఉంది.

ధర్మకర్తృత్వసంఘంలో ఈ తీర్మానాన్ని ప్రతిఘటిస్తుందనుకున్న రష్యా బలపరిచింది. స్వాతీమాలా ఎటూ పీటు చెయ్యలేదు. మిగతా అన్ని దేశాలూ (13) అనుకూలంగా వోటుచేశాయి.

గోల్డ్‌కోస్టు 1957 సంవత్సరం న్యూయార్కులో స్వాతంత్ర్యం లభిస్తుందని బ్రిటిష్ ప్రతినిధి చెప్పారు.

ఫ్రెంచి టోగోలాండ్‌లో కూడా జనవాక్య నిర్ధారణ జరుపుతూ జరుపదలచినట్లు ప్రకటించారు. సమితి పర్యవేక్షణలో ఏర్పాటు చెయ్యవలసిందని ఫ్రెంచి ప్రతినిధి కోరారు.

## బెజవాడ హైద్రాబాదు రోడ్డుకు ఆటంకాలు

### కృష్ణాజిల్లాలో వరదల పరిస్థితిపై ప్రభుత్వ ప్రకటన

కర్నూలు, ఆగస్టు 1: రహదార్లపై అనేకచోట్ల కృష్ణ వరదనీరు పొర్లి ప్రవహిస్తున్నందున, హైదరాబాదు విజయవాడలమధ్య రాకపోకలు బంద్‌పోయినవని, ఆంధ్రప్రభుత్వం ప్రకటించింది.

అప్రకటనలో యిలా ఉన్నది: వరద ప్రమాదానికి లోనైన గ్రామాలనుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ఖాళీ చేయించడానికి కృష్ణాజిల్లా కలెక్టరు అవసరమైన జాగ్రత్త చర్యలన్నీ తీసుకొంటున్నారు.

కృష్ణాజిల్లాలో అతి వృష్టిఫలితంగా గుడివాడ, కలుకూరు తాలూకాలలో పంటపొలాలు విశేషంగా మునిగిపోయాయి. బందరు, గన్నవరం తాలూకాలలో, అంతకంటె కొంతతక్కువ విస్తీర్ణం పొలాలు జలమయమైనాయి. ఈ అతి వృష్టికారణంగా పశువులు కాలేదు. ఊడ్పులైన చేలల్లో మొక్కలు పుల్లి పాడైపోయినవి.

వ్యవసాయశాఖ డిప్యూటి డైరక్టరు పబ్లిక్ వర్క్సు సూపరింటెండింగ్ ఇంజనీరు జిల్లా కలెక్టరు, వరద దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించి, చేతనైనంత సహాయం చేస్తున్నారు.

వరదలు తగ్గిపోగానే కొద్దికాలంలో పంటకు వచ్చేవరకు తగిన సహాయం చేస్తామని, వ్యవసాయశాఖ డైరక్టరు రైతులకు హామీ యిచ్చారు.

విజయవాడ సమీపంలోని ధరుగాంబపురం, బాస్కరరావుపేట-యిరిగండు పల్లపు ప్రాంతాలు కృష్ణవరదలో మునిగిపోవడంచేత ప్రజలను ఖాళీచేయించడమైంది.

### ప్రొద్దుటూరు మునిగింది

ఎన్నడూ కనివినిఎరుగని ఎడతెగకుండా కుండపోతగా వర్షంకురియడం చేత, పట్టణంకుండా ప్రవహించే చుట్టూరుకాల్వ పొంగి పల్లపుప్రాంతాలన్నీ ముంచివేసింది కాల్వకు యిరువైపులాఉన్న అనేకయిళ్లు నేలమట్టమైనాయి. సుమారు 25 కేలదాకా ఉంటుందని అందనాకొంగోడిపోయి బాగా దెబ్బతిన్నవారికి భోజనపదుపాయంకోసం కడప జిల్లా కలెక్టరు 200/-లు మంజూరుచేశారు. వరదనష్టం తగిలిన కుటుంబాలవారికి కలెక్టరు సాధ్యమైనంత సహాయంచేస్తున్నారు.

### గద్వాల తాలూకాలో అపారనష్టం

గద్వాల, జులై 31: కృష్ణానది వరదల మూలంగా, యీ తాలూకాలో పంటలకు అపారమైన నష్టం వాటిల్లింది చాలాచోట్ల వరద, గ్రామాల్లోకి చొచ్చుకొని వచ్చినట్లు కూడా తెలిసింది.

ఈ పట్టణంలో ఎడతెగని వానవల్ల పంటలాది యిరు కూలిపోయినవి. నిన్న మధ్యాహ్నం ఒక యిల్లు కూలి ఒక స్త్రీ మరణించింది. ఇంకొక స్త్రీకి గాయాలు తగిలాయి.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నారాప్ప అనుయాయులతో పట్టణ మంతా పర్యటించి నష్టం వివరాలు సేకరించి, పర్యవసహాయానికై, జిల్లా అధికారులకు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి పంపారు.

### వరదప్రాంతాలలో మంత్రి పర్యటన

కర్నూలు, ఆగస్టు 1: కృష్ణాజిల్లాలో వరదదెబ్బతిన్న ప్రాంతాలలో మూడు రోజులపాటు పర్యటించడానికి రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పీబులగడ్డ యిరు మధ్యాహ్నం ఇక్కడినుంచి కారులో విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

వరదలవల్ల, అతివృష్టివల్ల ప్రజలకు కలిగిన కష్టనష్టాలనువివరించి ప్రభుత్వానికి నివేదిస్తారు.

వాషింగ్టన్, జులై 31: అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ పక్షవాతంతో అస్వస్థుడై పోతుండడం చేత, ఆయన కనీసం ఒక్కరోజు [illegible] అన్నారు.

## కరీంనగరం జిల్లా కాంగ్రెసు

### అవిశ్వాస తీర్మానానికి అనుమతి నిరాకరణ

హైదరాబాదు, ఆగ 1: హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం కరీంనగరం జిల్లాకాంగ్రెసు కార్యవర్గం పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించదలచినవారికి అనుమతి నిరాకరించారు. ఈ నిర్ణయం వచ్చిన ముగ్గురు కార్యవర్గ సభ్యులు అసమ్మతిసూచకంగా సమావేశంనుండి వెళ్లిపోయారు. ఆ ముగ్గురు మక్కా రావు, సీతయ్యగుప్త, అప్పారావు. కరీంనగర్ జిల్లాకాంగ్రెసులో మొత్తం 71 మంది సభ్యులలోనూ, 40 మంది, 1956 మార్చిలోనే యీ అవిశ్వాస తీర్మానం సంకల్పించి, కార్యవర్గ సమావేశం యేర్పాటు చేయవలసిందిగా, కార్యవర్గాన్ని యీ విషయం హైదరాబాదు కాంగ్రెసుకు కూడా అప్పుడే తెలపమైనదని, అయితే ప్రదేశ్ కాంగ్రెసు జోక్యం కల్పించుకొని, అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు తమ అనుమతి కావాలని చెప్పగా, ఆ అనుమతిని కోరడమైనదని, అవిశ్వాస తీర్మాన ప్రతిపాదకుల వర్గానికి చెందిన ఒకరు మా విశేషరితో అన్నారు.

"కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ యిటీవల హైదరాబాదు వచ్చినప్పుడు, యీ విషయం అయిన దృష్టికి తేగా, రెండు వర్గాలు ఏకోన్ముఖంగా రాజీపడుదుర్పు కోవాలని సలహా యిచ్చారు. రాజీ పడదర్పడానికి, అ. భా. కాంగ్రెసు సంఘం ప్రాంతీయ వ్యవహర్త అయిన జగత్పాల్ సింగ్‌ను పంపించారు. కాని అధికారంలో ఉన్న జిల్లా కాంగ్రెసు సభ్యులు గైరహాజరైనందున, జగత్పాల్ సింగ్ హైదరాబాదుకు తిరిగి వెళ్లిపోవచ్చి యిక్కడ ఆ రాజీ ప్రయత్నాలు కొనసాగించారు. కాని జిల్లా కాంగ్రెసుకార్యవర్గ సభ్యుల విముఖతవల్ల, యీ ప్రయత్నాలు ఫలించలేదు" అని అవిశ్వాసతీర్మాన ప్రతిపాదక వర్గానికి చెందిన ఆయన చెప్పారు.

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం 25, 26 తేదీలలో యీ సమస్యను కూలంకషంగా చర్చించింది. కార్యవర్గ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు, రాజీ పడదడానికి జిల్లా కాంగ్రెసు కార్యవర్గం ఎలాగు అధికసంఖ్యాక సభ్యుల అవిశ్వాసం కోల్పోతుంది కనుక రాజీ నామాలు యివ్వాలని అవిశ్వాసప్రతిపాదకులు ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ఆ తరువాత ఉభయవర్గాలు, యీ వ్యవహారాన్ని పరిష్కరించుకోవాలని సలహా యిచ్చారు. జిల్లా కాంగ్రెసు కార్యవర్గం రాజీనామాకు యిష్టపడకపోతే అవిశ్వాస తీర్మానానికి అనుమతించ వచ్చునని కూడా ఆయన సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి వెళ్లిపోయారు.

అవిశ్వాసతీర్మాన ప్రతిపాదకులు ముఖ్యమంత్రి సలహాకు ఒప్పుకొన్నారు. కాని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు రాజీనామాలు యివ్వడంలేదు. ఆ తరువాత కార్యవర్గంఅవిశ్వాసతీర్మానం విషయం చర్చించింది. 6 గురు సభ్యులు అసమతి యిచ్చారని 22 మంది నిరాకరించారని అభిప్రాయం వెల్లడించారు. అంతట అసమ్మతి సూచకంగా ముగ్గురు సమావేశమందిరంనుండి వెళ్లిపోయారు. (స్వయం

### కావలెను

ఒక తెలుగు ప్రాథమిక పాఠశాలకు ట్రయినింగు పొందిన ఉపాధ్యాయుడు డిస్ట్రిక్టుబోర్డు స్కూలుపై కావలెను. బోధనలో మంచి అనుభవము గన్నూ పాఠములను శ్రద్ధవహించుటలో నేర్పు గలవారికి ప్రాధాన్యత యివ్వబడును.

దరఖాస్తులు ఈ దినపత్రిక ఎడ్రసు వారికి త్వరలో పంపవలెను.

M/s The Indian Plywood Mfg. Co. Private Ltd., Dandeli P.O. N. Kanara Dist. (Via) Hubli.

---

ఏలూరు మునసబు కోర్టులో

ఓ. ఎస్. 12/56

పిటీషనరు : ముడికే వీరభద్రరావు.

రెస్పాండెంటు : ముడికే సుబ్బయ్యమ్మ.

పిటీషనరుపున్నూ, ముడికే సుబ్బయ్యమ్మపున్నూ జరిగినటువంటి వివాహము రద్దు పర్చింపవలసినదిగా పిటీషనరు పిటీషను దాఖలుచేసియున్నాడు. అందుపైన రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం 20-8-56 న వాయిదా వేసినారు. గనుక పదరు వాయిదాకు పై కోర్టులో హాజరు అయి ఆక్షేపణలు తెలియచేసి కోవలెను. లేనిచో పరోక్షముందు తీర్పు యివ్వబడును.

జి. రామమోహనరావు, అడ్వొకేటు.

---

### ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు, పాలూరు బోర్డు హైస్కూలులో సెక్రటేరియల్ అసిస్టెంటుగా పనిచేయుటకు తగిన అర్హతలు గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు పంపించు అభ్యర్థులు హయ్యర్ సెకండ్‌లో టి. టి. సి. అర్హత కలిగి యుండవలెను. జీతము లోకల్ బోర్డు స్కేలుప్రకారం యివ్వబడును. దరఖాస్తులు స్పెషల్ ఆఫీసరు, పశ్చిమ గోదావరిజిల్లాబోర్డు, ఎలూరు వారికి 5-8-56 లేదీనగానిలఆలోగా గాని చేరునట్లు పంపవలెను.

కె. సుబ్బరాజు,
For స్పెషల్ ఆఫీసరు
జిల్లాబోర్డు ఆఫీసు,
పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు.

---

మిల్లు అద్దెకు యివ్వబడును

శ్రీ రాధాకృష్ణ జాయిల్సు, రా అండ్ అయిల్ మిల్సు, తాటిపాక, రాజోలు తాలూకా.

"మంచి కర్మాగార కండిషన్‌లో వున్న ఉప్పుడుబియ్యం, పచ్చిబియ్యం తయారుచేయుటకు ప్రత్యేకంగా నిర్మాణము గల మిల్లునారీ వున్నది. ఆయిల్ ఎక్స్‌పెల్లర్సు రెండున్నూ దాని పరికరములు పని చేయుటకు అనుకూలముగా యున్నవి. పదరు మిల్లు అద్దెకు యివ్వబడును."

"సెప్టెంబరు 1 వ తేదీనుండి రెండు సంవత్సరములుగానీ, మూడు సంవత్సరములుగానీ అద్దెకు యివ్వబడును. ఆగస్టు ఆఖరువరకూ గల కంట్రాక్టు పరతులు వున్నవి. కాబలసినవారు వివరములకు లేఖ క్రింద వారిని సంప్రదించి తెలుసుకొనవచ్చును."

బోళ్లి తిరపన్న,
: సుబలక్ష్మి జాయిల్సు
పాలకొల్లు (వ.గో. జిల్లా)

---

పదరోడా గ్రామంలోని అహమ్మదియా రైసుమిల్లు అద్దెకు వేలం

కాళ్యాదు తాలూకా విజయపోలు గ్రామంలోయున్న అహమ్మదియా రైసు మిల్లు 11-8-1956 లగాయతు 10-8-1958 సంవత్సరం తేదీ వరకు అయిదు సంవత్సరములకు అద్దెకు పరహరుగు నుబట్టి ఫయిలు O.S. 22/46 రు కాలాలో రికీపరుసైన నేను పదరు 11-8-1956 తేదీన ఉదయం 11 గంటలు లగాయతు విడిదనోలులో అహమ్మదియా రైసు మిల్లుపద్ద బహిరంగముగా వేలం జరుగుతుంది. గమ్కు కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును.

పదరు వేలమువందు హెచ్చు పాట కాదు వేలం కొట్టివేయబడిన వెంటనే పాట మొత్తంలో నాలుగవవంతు సొమ్ము కాక చెల్లించవలెను వేలం తేదీనుండి 15 రోజులలోపుగా పాట మొత్తంలో మరియొక నాలుగవవంతు సొమ్ము కాక చెల్లించవలెను. పాటమొత్తంలో మిగతా సగంవంతు సొమ్ము 15-8-1957 తేదీ లోపుగా కాక చెల్లించవలెను. పదరు మొత్తంలు చెల్లించుటలో యేవాయిదా సుజస్తు అయినను వేలం తిరిగివేయబడును అందువల్ల వచ్చేనష్టం హెచ్చు పాటదారువల్ల వసూలు చేయుటయున్నూ పదరు పాటదారును మిల్లు నుండి వెంటనే తొలగింపబడుటయున్నూ జరుపబడును. పాటదారు ఒక లక్షరూపాయలకు పాలసీ సర్టిఫికెట్టుతో శిద్దముగా వుండవలెను. పదరు వేలయందు హెచ్చుపాటదారు పాటపయిన్న వేలం కొట్టివేయబడును. పదరు పాటదారుకు మిల్లు 12-8-1956 తేదీన స్వాధీనపర్చబడును. వేలపు యితర పరతులు పరసాపురంలో మా ఆఫీసుపద్దగాని లేక మాకు వ్రాతగాని తెలుసుకొనవచ్చును.

అంబాల వెంకట్రాయుడు, బి, యస్ సి., బి, యల్., అడ్వొకేటు అండ్ రిసీవరు, సబ్ కోర్టు పరసాపురం

---

### కావలెను

ముద్రాసులోనున్న ఒక టెక్‌స్టైయిల్ మిల్లులో ఈ దిగువ వివరించిన పనివారు కావలెను.

1. ఇంజన్ డ్రయివర్లు 8 పోస్టులు.
2. ఇంజన్ ఫిట్టర్లు 8 పోస్టులు.

జాన్‌సన్ గ్రేవు 1800 H.P. జెట్ కన్‌డెన్‌సింగ్ స్టీమ్‌యింజనులో కానిలేక అంతకన్న ఎక్కువ శక్తిగల అవిరియంత్రములో పనిచేసినవారు ప్రత్యేకముగా అవసరము.

3. బాయిలర్ ఫిట్టర్లు - 2 పోస్టులు.

లంకషయిర్ బాయిలర్స్, డాంకీ పంపులలో యిదివరలో పనిచేసినవారు ప్రత్యేకముగా అవసరము.

4. జనరల్ యింజనీరింగ్ ఫిట్టర్స్ 8 పోస్టులు.

యిదివరలో టెక్‌స్టయిల్ మిల్లులలో కేలండర్లను, ఫోల్డింగ్ యంత్రములు, పంపులు, షుఫిటింగ్ గేరింగ్, లైను లెవలింగ్, మరియు యితర రకమైన పనులు నిర్మించుట, శుద్ధిపరచుటయందును, మరమ్మత్తు చేయగలిగి, నేర్పరులై మంచి అనుభవము కలవారై యుండవలెను.

5. మెసినిస్టులు :

(ఎ) మిల్లర్లు 2 పోస్టులు.
(బి) షాపర్లు 2 పోస్టులు.

పిటికి యిదివరలో మంచి పర్యూపాపులలో పనిచేసియుండవలెను.

పై పోస్టులకు దరఖాస్తులు పంపగోరువారు టెక్నిషియన్స్ కాపీలతోను, కనీసపు వరతులతో ఈ దినపత్రిక ఎడ్రసువారికి పంపవలెను.

The Edward Textiles Limited, Vepery Post, Madras-7.

---

### అమ్మకము

మంచిస్థితిలోనున్న సెకండ్ హేండ్ 40/45 గేలనుల డ్రమ్ములు మరియు గోనెసంచులు తాకేపల్లిద్వద్ద అమ్మబడును. కలయువారు ఈ దిగువ వారిని కలుసుకొనవచ్చును.

ది ఈస్టుకోస్టు ఫుడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ పోస్టుబాక్సు నెం. 112, మద్రాసు-1.

---

ఇండియన్ కంపెనీ చట్టముక్రింది మరియు ఎలక్ట్రికల్స్ (మద్రాసు) లిమిటెడ్, (వాలంటరీ లిక్విడేషనులోనున్నది) 7-4-12 శేషసాయి విధి, రామారావుపేట, కాకినాడ వారి విషయములోను,

పై కంపెనీకి చెందిన క్రెడిటర్లు '56 ఆగస్టు 22 వ తారీఖున గాని, అంతకు లోపుగాగాని వారి పేర్లు చిరునామాలతో సహా, వారి పూర్తి అప్పుల వివరములు ముద్రాసు హైకోర్టువారిచే ఇండియన్ కంపెనీల చట్టము క్రింద (1918) ఎపెండిక్సు రూల్సులో యిచ్చిన విధముగా అఫిడవిట్‌లో ఫారమ్ నెం. 26 లో వారి పేర్లనూ, వారికి వీడెస్సు ఉన్నచో వారి యడ్రసులలో సహా పై కంపెనీకి చెందిన లిక్విడేటరు అయిన ఈ దిగువ రెయిపరచిన వారికి నోటీసు యివ్వవలెను. అవసరమైన అడ్వొకేటర్ వారి పద్దనుండి వారి మూలమైన నోటీసు వచ్చిన స్వయముగానగాని లేక తమ అడ్వొకేటుద్వారా గాని తెలియచేయబడిన కాలమునకు తమబాకీ లేక క్లెయిము విచారణ సమయములో ఋజువు చేసికొన హాజరు కావలెను.

అట్లు చేయకపోయినచో క్రెడిటర్లు అప్పులకు తేలువరకు ఎటువంటి లాభదాయకమైన డిస్ట్రిబ్యూషనునుగాని పొందజాలరు.

కె. ఎస్. ప్రకాశరావు, లిక్విడేటర్.

---

### కావలెను

కాకినాడలో నున్న ఒక తెలుగు ఎడ్వర్ టైజుమెంటుఆసిస్టెంటుపోస్టుకు ఈదినపత్రికలుపై ధరఖాస్తులు కోరబడుచున్నవి.

జీతం : రూ 160.10-300 - E. B. —15 - 450 (మరియు మామూలు ఎలవెన్సులు).

అర్హతలు : (a) అభ్యర్థులు యూనివర్సిటీ డిగ్రీ పొందియుండవలెను. (b) ఇంగ్లీషు మరియు తెలుగునందు మంచి ప్రావీణ్యత కలిగి యుండవలెను. (c) పబ్లిసిటీయందును, ఎడ్వర్ టైజుమెంటులను ఇంగ్లీషు వాటిని తెలుగులోనికి, తెలుగును యింగ్లీషులోనికి తర్జుమా చేయగల సమర్థతకలిగి యుండవలెను. ఇదివరలో ఎడ్వర్ టైజింగ్ ఏజన్సీలోగాని, పబ్లిసిటీ సంస్థలోగాని లేక ప్రభుత్వ పబ్లిసిటీ డిపార్టుమెంటులోగాని మరియే ఏ పత్రికా ఆఫీసులో పనిచేసిన వారికి మంచి అవకాశము యివ్వబడును.

వయస్సు : 40 సం॥ లు. ప్రభుత్వ ఉద్యోగస్థులకు వయస్సు పరిమితి సడలించ బడును.

ధరఖాస్తులు పూర్తి వివరములు తెలుపుచు ఈ దినపత్రికవారికి 15 వ ఆగస్టు '56 లోపుగా పంపించవలెను.

"డైరెక్టర్ ఆఫ్ ఎడ్వర్ టైజింగ్ అండ్ విజువల్ పబ్లిసిటీ, మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్ మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్, బ్లాకు నెం. 3, పాజపాత్ రోడ్డు, న్యూఢిల్లీ.

పైలకు అయిన అభ్యర్థులు తమప్రాంతి ఖర్చులపై ఇంటర్ వ్యూకి, పరీక్షకి హాజరు కావలసియుండును.

DA-553 (2)

---


త్వరలో సిద్ధం అవుతుంది

ఎవరెస్టు ఇంగ్లీషు గైడు

ఆంధ్ర ఎస్. ఎస్. ఎల్. సి. 1957

రచయితలు : ఎన్. పరమశివ అయ్యర్, బి. ఏ. ఎల్. టి.
(లోగడ హెడ్ అసిస్టెంటు పి. ఎం. ఎస్. హైస్కూలు, ఏలూరు)

పళనియప్ప బ్రదర్స్,
ముద్రాసు - 5, & తిరుచి - 2.


---

## అభివృద్ధి కేంద్రాల నిర్వహణ

### రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన

కర్నూలు, జూలై 30: సమాజ వికాస పథకాలక్రింద అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా పాగించేగడువు సెప్టెంబరులో పూర్తి అవుతుంది. ఇక ఈ సమాజవికాస పథకాలక్రింద కార్యక్రమాలు మామూలు స్థాయిలో సాగేటట్లు చేయడమెలా అనేవిషయం యిప్పుడు ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

మన రాష్ట్రంలో, కాకినాడ పిఠాపురం ప్రాంతంలో ఒక సమాజ వికాస పథకము, కర్నూలు కడప కొల్యాపాంతంలో మరొక సమాజవికాస పథకం - మొత్తం రెండు అమలులో ఉన్నాయి. సమాజ వికాస కేంద్రాల పరిపాలకులు యీ కేంద్రాలను జాతీయ విస్తరణ కేంద్రాలుగా విభాగించి, పని మామూలుగా జరిగేటట్లు చూడాలని, రాష్ట్ర ప్రభుత్వానికి సలహాయిచ్చారు. కనుక రాష్ట్రంలో రెండు సమాజ వికాస పథకాలు అమలు జరిగే ప్రాంతాలను, 12 జాతీయ వికాస కేంద్రాలుగావిభాగించడం జరుగవచ్చునని తెలుస్తున్నది.

మామూలుగా, జాతీయ వికాసవిస్తరణ పథకం క్రింద మంజూరయ్యేవి గాక, యీ 12 అదనంగా యేర్పడే పన్నుమాట.

మామూలు యీ వికాస కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగాని ఖర్చులు కొంత వాటాగాని యివ్వదు. కాని సమాజ వికాస కేంద్రాలను, జాతీయ వికాస కేంద్రాలుగా మార్చి పని సాగించేటట్లయితే, సిబ్బందికయ్యే ఖర్చు లో సగము, 30 వేలు ఉచిత ధనసహాయం లభించవచ్చు.

ఇలా జాతీయవికాస కేంద్రాలుగా మార్చిన సమాజవికాస కేంద్రాలద్వారా ఆయా జిల్లాలలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన కార్యక్రమాలకు అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సమాజవికాస కేంద్రాల పరిపాలనసంస్థవారు సలహాఇచ్చారు.

---

## 10 వేల చోరీ ఆస్తి స్వాధీనం

### 15 మంది అరెస్టు

శ్రీకాకుళం, జూలై 29: తూర్పుజిల్లాలో 17 బందిపోటు దొంగతనాలలో చోరీ అయిన ఆస్తిలో రు 10 వేల విలువగల నగలు, నగదు బందిపోటు దొర్లనుండి స్వా. ఐ. డి. ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. డి. జోసేశ్వరరావు స్వాధీనం చేసుకొన్నారు. ఈ సొత్తులో రెండేళ్లక్రితం పోయినవిగూడా ఉన్నాయట.

15 మంది బందిపోటుదొర్లను అరెస్టు చేసి నిర్బంధంలో ఉంచారు. ఈ బందిపోటుదొర్లలో తిలారు, కాశీబుగ్గ, పేట, ఎరగాం, కాశదపల్లి లాభం గ్రామాలకు చెందినవారున్నట్టు తెలుస్తున్నది.

సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు శ్రీ జోసేశ్వరరావు పాలకొండ బందిపోటు విషయం దర్యాప్తుకైవచ్చి, కోళం, పాలకొండ పోలీసు అధికారుల సహాయంతో ఆ దూకితీసి నందర్భంలో యీ చోరీ ఆస్తి పట్టుబడింది.

(స్వ. వి.)

---

## ఉద్యోగ వార్తలు

కర్నూలు, జూలై 31: ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యుడు శ్రీ జి. రామిరెడ్డికి ఆగస్టు 1 నుంచి ఆరు వారాల సెలవు మంజూరు అయింది.

హైకోర్టు డివిజనలు ఇంజనీరు శ్రీ వై. కృష్ణయ్య సెలవునుంచి రాగానే శ్రీకాకుళం డివిజను ఇంజనీరుగా శ్రీ టి. అచ్యుతరామయ్య స్థానానికి నియమితులైనారు. శ్రీ అచ్యుతరామయ్య గౌతమి వంతెన డివిజనుకు బదిలీ అయినారు.

గుణదల సాంకేతిక శిక్షణపాఠశాలలో పనిచేస్తున్న శ్రీయస్. సత్యనారాయణను నాగార్జున సాగర్ ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి అసిస్టెంటు ఇంజనీరుగా వేశారు.

అసిస్టెంటు ఇంజనీరు శ్రీ లక్ష్మీపతిరావు నాగార్జునసాగరం నిర్వాసిత సంస్థలో నియమితులైనారు.

అమ్మకాల పన్ను అపీళ్ల కోర్టు అధ్యక్షుడు, శిక్షణ చర్యల న్యాయాధిపతి అయిన శ్రీ డి. ఆర్. వెంకటేశయ్యర్, శిక్షణ చర్యల న్యాయాధిపతిగా మాత్రం పనిచేస్తారు.

జమీలరద్దు న్యాయస్థానాధిపతి శ్రీ వి. సత్యనారాయణ గుంటూరులో అమ్మకాల పన్ను అపీళ్లకోర్టు అధ్యక్షుడుగా నియమితులైనారు.

శ్రీ ఏ. డి. వి. రెడ్డి గుంటూరు సెషన్సు జడ్జిగా నియమితులైనారు.

గుంతికల్లు సహకార నూలు మిల్లు జనరలు మేనేజరు శ్రీ ఎ. సుబ్బారావుకు 4 మాసాల సెలవు మంజూరు చేశారు.

---

### అంటార్కిటిక్ ప్రాంతంలో పరిశోధన

పారిస్, జూలై 31: 1957-58 సంవత్సరాన్ని శాస్త్రీయ పరిశోధనా సంవత్సరంగా పరిగణిస్తూ అంటార్కిటిక్ ప్రాంతంలో (దక్షిణ ధ్రువం) పరిశోధనలు చేయవలచుకొని, అందుకు అవసరమయ్యే సన్నాహాలు పూర్తిచేసుకునేటందుకు 12 దేశాల శాస్త్రవేత్తలు ఇక్కడ సమావేశమయ్యారు.

---

## ఆంధ్రప్రభుత్వ ముద్రణాలయం

### సూపరింటెండెంటుపై అరోపణలు

కర్నూలు, జూలై 31: ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. అయ్యంగారు, నిన్న ప్రభుత్వ ముద్రణాలయం తనిఖీ చేశారు. ఈ ముద్రణాలయ సూపరింటెండెంటు, ఆంధ్రులకు ప్రోత్సాహమివ్వక, ఆంధ్రీకులను పైకితీసుకొనిరావడానికి ప్రయత్నిస్తున్నాడనే ఫిర్యాదులున్నవి. ఈ ఫిర్యాదుల నిజానిజాలు తెలుసుకొనేందుకే, వీరు తనిఖీ చేసినట్లు తెలుస్తున్నది.

---

## బరంపురం వర్తక ప్రముఖుని మృతి

బరంపురం, జూలై 27: ఆంధ్ర కళింగ వైశ్య కేసరి గొప్పదాతి, ప్రముఖ వ్యాపారస్థుడు శ్రీ వైశ్యగాజులూరయ్య రాజు, దీర్ఘకాలం వ్యాధితో బాధపడి 25 వ తేదీరాత్రి దివంగతులయారు. ఈయన వయస్సు 74. ఇద్దరు కొమార్తెలు, యిద్దరు కుమారులు, 20 మంది మనుమలు, మనుమరాండ్రు ఉన్నారు.

వైద్య, విద్యా, సంస్థలకు, సుతీలలకు చాలా డబ్బు దానంగా యిచ్చారు. ఇదిగాక, అనేక సంస్థలు వీరి సహాయం పొందాయి. మద్రాసు సమీపంలోని తాంబరంవద్ద సంతోషపూర్ తుయ ఆస్పత్రికి శాశ్వత ఆదాయం లభించే ఏర్పాటుచేశారు. బరంపురం ఉన్నతపాఠశాలకు ఎంతో ద్రవ్య సహాయం చేశారు.

మూడు దశాబ్దాలపాటు పురపాలక సంఘ సభ్యుడుగాను, బరంపురం సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టరుగాను ఉన్నారు.

ఆయన మృతికి విచార సూచకంగా సహకార కేంద్ర బ్యాంకు, నగర ఉన్నత పాఠశాల సినిమాహాలులు మూసివేశారు. ఆ సాయంత్రం పురపాలక సంఘ హాలులో శ్రీ విశ్వనాథదాసు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయులు వైశ్యరాజు సూరయ్యరాజు గోదావరిమిశ్రల మృతికి సంతాపం, వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ తీర్మానాలు చేశారు.

---

## ఇద్దరు భారత నావికుల అదృశ్యం

న్యూఢిల్లీ, జూలై 30: జామ్‌నగర్‌లో ఐ. యన్. యస్. ఢిల్లీ అనేభారత నౌకలో పనిచేస్తున్న ఇద్దరు నావికులు విచిత్రంగా అదృశ్యమయ్యారు. వీరి విషయమై ప్రభుత్వం నియమించిన విచారణసంఘం సమర్పించిన నివేదికపై రాజ్యసభలో చర్చజరిగింది.

రక్షణ శాఖామంత్రి శ్రీ కుమారీర్ త్యాగి శ్రీ యస్. యస్. సుబ్బందార్ చేసిన ప్రశ్నకు సమాధానంచెప్తూ ఈ సంఘటనలో ఎవరూ ఎలాంటి అక్రమచర్యలూ చేయలేదనీ, ఇద్దరూ ఆయిద్దరు నావికులూ సముద్రంలోపడి మరణించి ఉంటారనీ అన్నారు.

అదృశ్యమైన ఇద్దరు నావికులలో ఒకరు కొంతకాలం క్రింద కిల్లికి ఉత్తరంప్రాంతాన తన జీవితం అపాయంలో ఉన్నదని వ్రాసినట్లు ఒక బొంబాయి పత్రిక వ్రాసిందనీ ఆ విషయం విచారణసంఘం పరిశీలించినదో లేదో తెలుపలేసిందనీ డాక్టర్ వారియావా మంత్రిని ప్రశ్నించారు.

అందుకు సమాధానంగా మంత్రి ఆ సంఘటనలపై జరిగిన విచారణలో అలా ఎవ్వరూ చెప్పలేదని అన్నారు.

---

## శాంతా ఆప్టేపై ఆరోపణలు రద్దు

నాగపూరు, జూలై 31: సినిమాతారకీమతి శాంతా ఆప్టే ఆమె సోదరుడు శ్రీ బాబూరావుపై ముద్దాయి షేధ చట్టం క్రింద మోపిన నేరాన్ని నాగపూరు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జే. ఆర్. మధూల్కార్ త్రోసివేశారు.

శ్రీమతి ఆప్టే ఆమె సోదరుడు, ఆనుమతిపత్రం లేకుండా నుద్యం ఉంచుకొని, పట్టుకొనివచ్చిన ఉద్యోగిని అడ్డగించి కొట్టారని పోలీసులు నేర మారోపించారు.

మొదటి తరగతి మేజిస్ట్రేటు ముద్దాయిలు నుద్యనిషేధ చట్టం క్రింద అభియోగాన్ని నమ్మకుండా, ఉద్యోగిని కొట్టిన నేరానికై వారికి చెరో రూ. 500 జరిమానా విధించారు. జిల్లాజడ్జి శిక్షను ఖాయపరుస్తూ జరిమానా రూ 250 కు తగ్గించారు.

అప్పీలులో హైకోర్టు న్యాయమూర్తి, పోలీసుఇన్‌స్పెక్టరుయే మేజిస్ట్రేటు వారంటుగాని లేకుండా ఒక హోటలు గదులలో మద్యనిషేధ నేరాన్ని పట్టటానికి దాడిచేయడం న్యాయశాస్త్రరీత్యా అక్రమం అని అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ముద్దాయిలు నిరపరాధులని ఆరోపణలను త్రోసివేశారు.

---

### బొబ్బిలి పురపాలక ఉపాధ్యక్షుడు

బొబ్బిలి, జూలై 30: పురపాలక సంఘానికి ఉపాధ్యక్షులుగా శ్రీ శిఖరం వెంకటనుర్రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

---

## హెూషియార్పూరులో పోలీసుల అతి

### కాంగ్రెసు సంఘ నివేదిక

చండీఘర్, జూలై 30: "హెూషియార్పూరులో జూన్ 17 నాడు పోలీసు అవసరాన్ని మించి లాఠీ ప్రయోగాలు చేశారు. ప్రజలు పారిపోతున్నా పట్టుకు కొట్టారు" అని కాంగ్రెసు అధికారపక్షం నియమించిన త్రిమన్నారాయణ్ సంఘం తమ నివేదికలో పేర్కొన్నారు.

దాదాపు నయ్యిన్నుంది ఈ సంఘం ముందు సాక్ష్యం ఇచ్చారు. ఇందులో మూడు వాలు బంధుల మంది దాకా స్త్రీలు గూడా వున్నారు.

ఈ సంఘంలో త్రిమన్నారాయన గాక డా॥ సుశీలా నయ్యార్, శ్రీ జగన్నాథ్ కేశవ్, శ్రీ బ్రిజ్ మోహన్ లాల్ సభ్యులు. ఇందులో శ్రీ కేశవ్ అలహాబాదు హైకోర్టు మాజీ న్యాయమూర్తి.

ఇవాళ వీరి నివేదిక వెలువడింది. అందులో ఇలా వుంది : లాఠీ ప్రయోగములో ఈ పోలీసులు ఆడవారిని గూడ వదిలిపెట్టలేదు. బంటిపిల్లలను గూడా కొట్టారు. అందులో కొందర్ని కొట్టాలని కర్రతోను, లాటీలతోను బాదారు. ఆ తర్వాత ఆప్రజలు చెదిరిపోటిన పరుగులో మరికొందరు పిల్లలు, స్త్రీలు దెబ్బలు తిన్నారు. కొందరు స్పృహతప్పి మురికి కాలవలలో పడిపోయారు.

స్త్రీలను ఇట్లా కొటడమే గాక, వారిని జుట్టుపట్టుకు ఈడ్వడం, బట్టలు పుచ్చుకు లాగడం మొదలైన పనులు గూడా పోలీసులు చేశారు. ఇందువల్ల వారు కట్టుబట్ట చీలికలై పోయినాయి. ఓణీలు తొలగిపోయినాయి. కొందరిని మురికి కాల్వల్లోంచి లాగడానికి, దారిలోంచి తొలగ కొట్టడానికి ఇట్లా పోలీసులు చేశారు. కొన్ని సందర్భాలలో అట్లా చెయ్యాలనే చేశారు. ఈ స్త్రీలలో చాలామంది ఆక్రితంరోజునగూడా ఊరేగింపులలో పాల్గొని, పోలీసులను అవరాని మాటలు అన్నారట. అందువల్ల వారిని పోలీసులు కొట్టారట.

ఇందులో శృంగార కలాపం ఏమీ లేదనే మేము భావిస్తున్నాము. కోపంతోను, ఉద్రేకంతోను పోలీసులు ఇట్లా చేశారు గాని కామంతో మాత్రంకాదు అని మాకు తోచింది. కొందరు పోలీసులు స్త్రీలను అవమాన పరిచారు. అందులో అబద్ధం లేదు.

---

## పురపాలక అధ్యక్షునికి సభ్యులకు సత్కారం

నందిగామ, జూలై 28: పురపాలక అధ్యక్షుడు శ్రీ ఆత్మకూరు వాసుధూపణం శేష్ఠి సభ్యులు పసుపుల సుబ్బరాయుడు శ్రేష్ఠి, లగిశెట్టి చిన్నబాబుశెట్టి, వాకాయల రంగయ్య శ్రేష్ఠి గారల గౌరవార్థం నిన్న శ్రీ పెద్దసుబ్బారాయుడు అధ్యక్షతన వైశ్య యువ సంఘం సభ జరిపింది.

శ్రీ చిత్తులూరు సుబ్రహ్మణ్యం పట్టణ పారిశుద్ధ్యం, తదితర సౌకర్యాలు వివరించారు. శ్రీ పుణ్యమూర్తి వెంకట సత్యనారాయణ పట్టణంలో ఒక గ్రంథాలయం ఏర్పాటుచేయాలని కోరారు. నీటి సరఫరా పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. శ్రీ కె. పానిసత్యనారాయణశెట్టి, ప్రభృతులు మాట్లాడిన తర్వాత సభ్యులు తమ కృషి చేస్తామని హామీ యిచ్చారు. కళాశాల విషయమై కృషి జరుగుతుందని చెప్పారు. శ్రీ మేడిశెట్టి స్వామయ్యశ్రేష్ఠి వందన సమర్పించారు.

---

## భీమునిపట్నం పురపాలక సంఘం

భీమునిపట్నం, జూలై 27: ఈపురపాలక సంఘానికి శ్రీ ఆర్. అప్పారావునాయుడు ఉపాధ్యక్షులుగా యివాళ ఎన్నికైనారు. వీరితో పోటీ చేసిన శ్రీ ఎస్. రాజన్నకు 11 ఓట్లు తిక్కువ వచ్చాయి.

అప్పారావు నాయుడు పేరును శ్రీ వి. అప్పలరాజు, ప్రతిపాదించగా, శ్రీ ఎం. బి. వి. శ్రీనివాసమూర్తి బలపరిచారు. రాజన్న పేరును శ్రీ ఎం. సత్యరాజు ప్రతిపాదించగా శ్రీ కె. చిన్నయ్యబలపరిచారు.

నియమకాల సంఘానికి శ్రీ డి. కృష్ణమూర్తిని, కంట్రాక్టుల సంఘానికి శ్రీ వి. అప్పలరాజు సభ్యులుగా ఎన్నుకొన్నారు.

---

### తిరుపతి

తిరుపతి, జూలై 31: నిన్న సాయంత్రం శ్రీ సి. ఎస్. వీరాస్వామి నాయుడు అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘసమావేశంలో శ్రీ వి. వెంకటమునిచెట్టి, ఉపాధ్యక్షులుగా, ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఇదివరలో, రెండు పర్యాయములు యీయనే ఉపాధ్యక్షులుగా వ్యవహరించారు.

---

## సరకులరైలుక్రింద బాలుని మరణం

బాపట్ల, జూలై 30: మాదల శ్రీనివాసరావు అనే 10 యేండ్ల బాలుడు, పాఠశాలనుండి యింటికి తిరిగిపోతూ, జమ్ములపాలెం గేటువద్ద ప్రమాదవశాత్తు సరకుల రైలుబండికిందపడి మరణించాడు. పట్టాలు దాటుతుండగా, కాలుకు పట్టాలు తగిలి, బోర్లపడ్డాడని, యింతలోనే రైలుబండి మీదుగాపోయిందని తెలిసింది. ఒంగోలు రెల్వేపోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. డి. ఆర్. విలియం శవపంచాయితీజరిపి, శవాన్ని అతని పినతండ్రి డా॥ ఎం. రంగయ్యకు అప్పగించారు. తలిదండ్రులకు, ఆ పిల్లవాడు ఒక్కడే కొడుకట.

---

## పంచాయితీఎన్నికలు

### నిడుబ్రోలు

పంచాయతీకి నిన్న జరిగిన ఎన్నికలలో ఈ దిగువ 11 మంది ఎన్నికైనారు. షేక్ ఖాదీరువారి, పులిగడ్డ వెంకటకృష్ణరావు, పొన్నగంటి శ్రీరామమూర్తి, గుమ్మడి ముత్తయ్య. ఎమి నేని వెంకటసుబ్బయ్య. చెరోళ్లు సోమయ్య, కొత్తపల్లి యోహాను. కొనరాజు బ్రహ్మయ్య. ఇంటూరు అప్పయ్య, పొన్నగంటి వెంకటసుబ్బారావు, మరోబోయిన యంగయ్య.

### పరూరు

శ్రీయుతులు లంక వెంకటేశ్వర్లు లోగాది ఆంజనేయులు. తులసి వెంకటేశ్వర్లు, పాటిబండ చినసామేలు. షేక్ ఖాదిరు బుడేసాహెబ్. మద్దు సంగీతరావు, శివాంశెట్టి బంజనేయులు, షేక్ బాషాంసాహెబ్, చాగంటిహనుమయ్య.

### నందివెలుగు

పీడుగు శివరామకృష్ణమూర్తి, కల్యాణం అప్పారావు, గలివల వెంకట్రామయ్య, పచ్చిపులుసు భిక్షయ్య, ఆరి రామకృష్ణయ్య కెటి సన్నపనేని బసవపున్నయ్య, నాయబు మొహమ్మద్ హుస్సేన్, మధిర సాంబయ్య, ఆరికెటి కోటినాయయ్య.

### చినపాలెం

బండపల్లి దేవదానం, పెమ్మసాని వెంకటదేవపతి, గంటుపల్లి హరిప్రసాద్ వాకిరెడ్డి శ్రీహరిరావు, వాకిరెడ్డి శ్రీనివాసరావు, స్వర్నాల తిరుపతయ్య.

### చావావారిపాలెం

చావా శివరామయ్య, పల్లిమాతు బాగయ్య, రావినూతల వీరరాఘవయ్య, ఘంటా యేసోబు, రంపతోటి బోతురాజు చింతాబత్తుని ప్రకాశరావు.

### గోవాడ

శ్రీయుతులు పన్నపనేని శ్రీనివాసరాయణ యార్లగడ్డ లక్ష్మీనారాయణ తోలు రాఘవయ్య రుమ్మల బాపయ్య గడ్డిపాటి అక్కయ్య పాపులూరి వెంకట రామయ్య కుండవదుర్గయ్య నాయుడు మోహనం.

### ఆరుంబాక

రాజూరు వెంకటేశ్వర్లు, జొన్నకుటి వెంకటేశ్వర్లు, అళ్ళ వెంకటేశ్వర్లు, దాసరి రమణయ్య, బొర్రు రాఘవయ్య, చేమ వెంకటసుబ్బయ్య (హరిజన్) రాజూరి వెంకటేశ్వరు.

### నడింపల్లి

గోగినేని రామకోటయ్య గోగినేని సూర్యనారాయణ గోగినేని రత్తయ్య, కొడాలి సూర్యనారాయణ మల్లాది హరిశ్చంద్రయ్య కట్టయ్య, అన్నగాని సుబ్బారావు.

### గూడవల్లి

ఘంటా శివరామయ్య కొడాలి రామనాథం కుండె పిచ్చయ్య తాళాశోభేశు ఘంటా రామకోటయ్య ఘంటా బాగయ్య, గోగినేని లక్ష్మీనారాయణ, కాలి సుబ్బయ్య.

### చెరుకుపల్లి

ఆలపాటి చిన వెంకటరావు తూలి చినసుబ్బారాయుడు సువ్వల బసవపున్నయ్య, కేతవరపు వరదయ్య వడవల అంకమ్మ నాదెళ్ళ దేవసహాయం.

### గుళ్ళపల్లి

సుస్తాం రామారావు పొలాటి పద్మనాభ కరంచంద్ గాంధి, పట్టెం బసవలింగం కేసవశెట్టి శోభేశు పొలె మీరయ్య, బోయగడ్డ జాన్ సంపదం బడును సుబ్బయ్య.

---

## "చెట్లు పన్నులు తగ్గించాలి"

### గౌడ మహాసభ విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, జూలై: 25: జిల్లా గౌడయువాసభ మొన్న జరిగింది. శ్రీ యం. వి. వెంకటరామం అధ్యక్షత వహించారు. అబ్కారీ ఉపమంత్రి



[illegible] పరదేశం, శ్రీరంగాపురం (విజయవాడ) ఇళ్ళను ముంచివేశాయి. శ్రీరంగాపురం నివాసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు.

లోక్ సభలో జూలై 28 నాడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ లోకమాన్య బాలగంగాధరతిలక్ చిత్రాన్ని ఆవిష్కరించారు.

కుమారికిషుంతిలారామన్ (గోదావరి, మెయిన్‌రు) విశాఖపట్టణం శ్రీ విజయ త్యాగరాజస్వామి సంగీతసభ అధ్వర్యాన జరిగిన కర్ణాటక సంగీత పోటీలలో శ్రీ త్యాగరాజ స్వామి బంగారు పతకమూ, శ్రీమతి జాగరమూడి జానకమ్మ బంగారు పతకమూ-గాత్ర సంగీతంలో సంపాదించుకున్నారు.

# మరొక 14 పరిశ్రమల్లో ప్రావిడెంటు ఫండు

## యజమాని-కార్మిక సామరస్యం కోసం కేంద్ర కార్మికమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 31 : "కార్మికులు పాటుపడి ధనార్జన చేస్తున్నప్పుడు మాత్రమేగాక, ముసలితనంవల్లగాని తదితర కారణాలవల్లగాని సంపాదన ఉడిగిపోయినప్పుడుకూడా వారి సంక్షేమంకోసం పాటుపడడం అందరికీ కర్తవ్యం"అని భారత కార్మికమంత్రి శ్రీ ఖండూభాయి దేశాయ్ ఉద్యోగుల ప్రావిడెంటుఫండుపథకాన్ని మరొక 14 పరిశ్రమలకువర్తింపచేస్తున్న సందర్భంలో, ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుంచి ప్రసంగిస్తూ అన్నారు. ప్రావిడెంటుఫండును మరొక 14 పరిశ్రమలకు విస్తరింపచేయడంవల్ల 8,000 ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న సుమారు 20 లక్షల మంది కార్మికులకు ప్రయోజనాలు చేకూరుతాయి.

కార్మికమంత్రి తమ ప్రసంగంలో యిలా అన్నారు: కార్మికులు తమ శ్రమంతటినీ పరిశ్రమలకు ధారపోసి, తద్వారా జాతీయాభివృద్ధికి తోడ్పడుతున్నారు. వారి శ్రేయస్సుకు విశేషంగా సహాయపడుతున్నారు. ఉత్పత్తిని సర్వతోముఖంగా పెంపొందించడానికి కార్మికుల శ్రమే ఆధారం. కార్మికులు కూడా ఈ అవకాశాన్ని బాగా వినియోగించుకోవడానికి కృషిచేయాలి."

"యజమానులు ఈ పథకాన్ని హృదయపూర్వకంగా, అమలు జరిపి, తమ సహకార మనోభావంతో, శ్రేయోరాజ్య స్థాపనకు తోడ్పడగలరని విశ్వసిస్తున్నాను. కార్మిక వ్యవహారాలలో నాకు 35 సంవత్సరాల అనుభవం వున్నది. యజమానులు కార్మికులను భాగస్వాములుగా పరిగణించి, జాతీయ సంపదను పెంపొందించడానికి తోడ్పడుతున్నారని చెప్పగలను."

"ఉద్యోగుల ప్రావిడెంటు ఫండుల శాసనం 1952 నుంచీ యిప్పటివరకూ 6 పరిశ్రమలకు మాత్రం వర్తింపచేస్తున్నారు. సిమెంటు, సిగరెట్లు, విద్యుచ్ఛక్తి, మెకానికల్ లేక జనరల్ ఇంజనీరింగు ఉత్పత్తులు, ఇనుము ఉక్కు, కాగితం పత్రికల పరిశ్రమలకు మాత్రం ఆ పథకం అమలుజరిపారు. ఈ వాటనుంచీ యీ క్రింది 14 పరిశ్రమలలోని కార్మికులకు సంబంధించి ప్రావిడెంటుఫండు పద్ధతి వర్తింపచేయాలి. అగ్గిపెట్టెల పరిశ్రమ (పాలీవార్ లక్షల గ్రోసులకుపైగా అగ్గిపెట్టెలు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలకు). వంటకూలెలు, కొవ్వుపదార్థాలు. ముద్రణాలయాలు (ప్రతికొరదయితల నిబంధనల శాసనం క్రిందకు రానివి) లేయారు (అస్సాం రాష్ట్రంలోని లేయారు ఫ్యాక్టరీలు మినహా). అని రాష్ట్రప్రభుత్వ ప్రావిడెంటుఫండ్ పథకంక్రింద వున్నాయి) పండ్లదారం, రబ్బరు, గబ్బరు ఉత్పత్తులు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, సరఫరా. బీడి మయం. గాజు పలకలు గాజు ఉత్పత్తులు. రత్నాలూ. పారిశ్రామికరణకుపయోగించే ఉక్కుపలకలు. ఎలక్ట్రికల్ బల్బులు ఇన్సులేటర్లు. రిఫ్రాక్టరీలు. పెంకులు. పత్రికలకు సంబంధించిన వారికి ఈ పథకం తప్పనిసరిగా అమలు జరుగుతుంది. గనులు, తోటలు, వాణిజ్యసంస్థలలోని కార్మికులకు కూడా అతి త్వరలో యీ పథకం వర్తింపజేస్తారు."

### వృద్ధాప్యంలో రక్షణ

భారత ప్రభుత్వం 1948 లో బొగ్గు గని కార్మికుల ప్రావిడెంటు ఫండు పథకం, బోనసుల పథకం అమలు జరిపింది ఈ పథకం క్రింద పాలీవనమూలయ్యే మొత్తం 160 లక్షల రూపాయలు. సుమారు 900 బొగ్గు గనులలోని 325 వేల మంది కార్మికులకు అందులో సభ్యత్వమున్నది. పై పథకం సానుకూలం కావటంవల్ల ప్రభుత్వం 1952 లో ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు పథకాన్ని అమలుపరచింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండు పథకం సుమారు 2,200 ఫ్యాక్టరీలలోని 15 లక్షలమంది కార్మికులకు వుపయోగపడుతున్నది. బొగ్గు గని కార్మికుల ప్రావిడెంటు ఫండు మూడరిగా నే, యిది కూడా కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ఉద్యోగ, యజమానుల ప్రతినిధులు గల ఒక త్రైపాక్షిక సంఘం దానిని నిర్వహిస్తున్నది. ఈ పథకం కూడ సానుకూలంగా అమలు జరిగినందున, ఈ పథకం క్రింద సభ్యులకు వారికి వచ్చే మొత్తంపై నూటికి 3½ రూపాయలు చక్రవడ్డీ ఇస్తాము."

"ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం సుమారు 30 ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలలోని కార్మికులకు వర్తింపజేశారు. బొగ్గుగని కార్మికుల సంక్షేమ నిధినుంచి ఏటా 60 లక్షల రూపాయలు కార్మిక సంక్షేమానికి వినియోగిస్తున్నారు."

### పారిశ్రామిక శాసనం

పారిశ్రామిక శాసనం ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం, బొగ్గుగని కార్మికుల ప్రావిడెంటు ఫండు, బోనసు పథకాల శాసనం. బొగ్గుగని కార్మికుల సంక్షేమ శాసనం, తోట కార్మికుల సంక్షేమ శాసనం ఉద్యోగుల ప్రావిడెంటుఫండు పథకాల శాసనం, మొదలైనవి ప్రభుత్వ అమలుజరిపినదర్యాలలో ముఖ్యమైనవి.

"ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం సుమారు 30 ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలలోని కార్మికులకు వర్తింపజేశారు. బొగ్గుగని కార్మికుల సంక్షేమ నిధినుంచి ఏటా 60 లక్షల రూపాయలు కార్మిక సంక్షేమానికి వినియోగిస్తున్నారు."

### ఆహార ధాన్యాల దరలు

న్యూఢిల్లీ, జూలై 29 : పార్లమెంటులో ఆహారధాన్యాల దరలను తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ప్రగడ కోటయ్య (గ్రా సీ) లేఖకు ప్రభుత్వం సమాధానం పంపింది.

## రాజమండ్రి పురపాలకసంఘం

### ప్రథమ సమావేశం

రాజమండ్రి, జూలై 28: రాజమండ్రి పురపాలక సంఘం అవధర సమావేశంలో 81 అంశాలపై ఏకగ్రీవ నిర్ణయాలు చేశారు. ఒక్క అంశంపై మాత్రం వోటింగ్ జరిగింది. సమావేశానికి శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు. మొత్తం 86 మంది సభ్యులకూ 85 మంది సమావేశానికి వచ్చారు.

ప్రధాన రాజవీధిని ఇప్పటికంటే వెడల్పు చేయించే సందర్భంలో స్థలసేకరణకు నియమించే ప్రత్యేకోద్యోగికి అయ్యే ఖర్చులను భరించడానికి అంగీకరిస్తూ తీర్మానించారు. ఈ పని త్వరగా జరిపించమని చాలామంది సభ్యులు కోరారు.

బోనస్ నిధికీ, ప్రావిడెంట్ ఫండ్‌కూ సొమ్ము చెల్లించడానికి అనుమతించమని పిబ్బందినుంచి వచ్చిన దరఖాస్తుల వ్యవహారం పరిశీలనకు వచ్చినప్పుడు ఖాయపు శాశ్వతులయిన సభ్యుల పక్ష ఈ నిధికి వినతులు చేయవలసిన డబ్బును ఆలస్యంగా చేస్తున్నారనీ. ఉద్యోగులు దరఖాస్తులు పెట్టకున్నా పరిశీలన జరగడం లేదనీ శ్రీయుతులు మంచిరాజు చంద్రశేఖరం, బాలాజీదాస్, వంకాయల సుబ్బారావుగారలు విమర్శించారు. అధ్యక్షులు వి కోరికపై కమీషనరు లేచి అటువంటి లోపాలను సరిచేయించి ఇకముందు కట్టుదిట్టంగా పనిచేయిస్తానని చెప్పారు.

పట్టణంలో మశూచివ్యాధి నిరోధానికి అదనపు సిబ్బందిగా పలువురు ఆరోగ్యశాఖ ఉద్యోగులను నియమించాలని తీర్మానించారు.

చెత్తబళ్ళు ఎడ్లకు సంవత్సర గ్రాసం కొనేందుకు రూ. వేలు మంజూరుచేసే వ్యవహారం పరిశీలనకు వచ్చినప్పుడు పశుపోషణ సరిగ్గా జరగడం లేదనీ, వాడాలు లేవందున ఎదు పడ్డు అవస్థను అధికారుల దృష్టికి తెచ్చామనీ శ్రీ వంకాయల సుబ్బారావు విమర్శించారు. పశుపోషణ శాఖను నిర్వహిస్తున్న పారిశుద్ధ్య శాఖ ఇన్‌స్పెక్టరును ఆ పనినుంచి తొలగించి, అందుకు మరొకర్ని నియమించి పశుపోషణ సక్రమంగా జరిగేటు చూడాలని సూచించారు. పశుపోషణ ఇన్‌స్పెక్టరు ప్రత్యేక నియామకంత్వరలో జరుగుతుందని కమీషనరు చెప్పారు.

బస్సుల నిలయాల వద్ద పాకల నిర్మాణం వ్యవహారం చర్చకు వచ్చినప్పుడు ఇన్నీసుపేటలోని బస్సులు నిలచే స్థలం వద్ద పాకను నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇంతవరకూ పరిశీలనకు వచ్చిన అంశాలన్నింటినీ ఏకగ్రీవంగా ఆమోదించారు. అర్యాపురం (పుష్పవరం) బస్సుల నిలచే స్థలంవద్ద పాక నిర్మాణం తుంబాగానం ప్రస్తుతం నిలిపివేయాలని శ్రీ కనం జాగేశ్వరరావు ప్రతిపాదించారు. శ్రీ పప్పా అప్పలస్వామి బలపరిచారు. పెరిగే పట్టణానికి అనుగుణంగా సమంజస పద్ధతిన ఏర్పాట్లు చేయవలసి అవసరమని శ్రీ ఎం.వి.శాస్త్రి అన్నారు.

ఈ పనులను తూ బా ఇప్పుడే జరిపించాలనీ, తుంబాగానం నిలిపివేయకూడదని శ్రీయుతులు మంచి రాజా చంద్రశేఖరం, నిడుమర్రి వరదరావు, బాలాజీదాస్, కె. వి. వెంకటరావు, వి. సింహాద్రిగారలు వాదించారు. వోట్లు తీసుకోమని శ్రీయుతం జాగేశ్వరరావు కోరారు.

పారిశ్రామికతతులలో సంబంధం లేకుండా వ్యవహారం జరిపించుకోమని సమావేశం ప్రారంభంలో అధ్యక్షులు విజయించిన ఆశీయానికి ఈ అంశంపై వోటింగు జరిపించడం విరుద్ధంగా ఉంటుందేమోనని శ్రీ ఏ. జార్జి సూర్యారావు అన్నారు. అయినా వోటింగ్ జరిగింది. శ్రీ జాగేశ్వరరావు ప్రతిపాదనకు అనుకూలంగా 18, వ్యతిరేకంగా 17 వోట్లు వచ్చినవి.

ఈ విధంగా రాజమండ్రి పురపాలక సంఘం ముందటి సమావేశం పరిశీలనకు వచ్చిన 82 అంశాలలో ఈ ఒక్క ప్రతిపాదన పైమాత్రమే వోటింగ్ జరిగింది. మిగతా అంశాలపై ఏకగ్రీవ నిర్ణయాలు చేశారు. (స్వ. వి)

## కౌలుదార్ల రక్షణబిల్లు

### పరిశీలక సంఘానికి పంపించే అవకాశం

కర్నూలు, జూలై 31 : కౌలుదార్లను భూములనుంచి అక్రమంగా బయటకు కొట్టడానికి వీలులేకుండా గవర్నరు జారీచేసిన ఆర్డినెన్సుకు బదులు ప్రతిపాదించే బిల్లును వచ్చే శాసనసభా సమావేశంలో ప్రత్యేక సంఘం పరిశీలనకు పంపించే అవకాశం కనిపిస్తున్నది. చాలా ముఖ్యమైనది. కనుక ఈ బిల్లును పరిశీలక సంఘానికి పంపించాలని భావిస్తున్నట్లు తెలిసింది.

శాసనసభ సమావేశం రేపు ప్రారంభమవుతుంది. 11రోజులు జరగవచ్చు. గనిర్నరు ప్రసంగంపై చర్చ, ఆంధ్ర తెలంగాణా జాయకులమధ్య జరిగిన ఒప్పందాన్ని ఆమోదించడానికి కొన్ని రోజులు పట్టుతుంది.

కౌలుదారుకూ, భూస్వామికీ పంటలో వాటా నిర్ణయించాలని భూమి సంస్కరణం సంఘం చేసిన సిఫార్సు కూడా ఆర్డినెన్సుకు బదులు ప్రభుత్వం ప్రతిపాదించ దలచిన బిల్లులో ఉంటుంది.

### శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లిఖార్జునుడు

బందరు, జూలై 31 : ఆగస్టు 7 నుంచీ మరిమూడు పంచవర్షాల కాలం కృష్ణా జిలా పబ్లిక్ ప్రాసిక్యూటరుగా శ్రీ కాశీనాథుని పూర్ణమల్లి ఖార్జునుడును నియమించారని తెలుస్తున్నది.

## కావలెను

కటక్ లో (Cuttack Orissa Province) ఆంధ్రపత్రిక, పచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై అనుకూలమైన షరతులతో విక్రయించుకొనుటకు స్యూబు ఏజంట్లు కావలెను.

* * *

ఈ క్రింది స్థలములలో ఆంధ్రపత్రిక, పచిత్ర వారపత్రిక, భారతులను వారిస్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు స్యూబ్ ఏజంట్లు కావలెను.

| ఊరు. | జిల్లా. |
|---|---|
| కొల్లపోలు. | తూ. గోదావరి. |
| కైకలూరు. | కృష్ణా. |
| మసులిపట్టం. | నెల్లూరు. |
| (Mahaboobabad) | |
| పార్వతీపురం. | |

మేనేజరు, ఆంధ్రపత్రిక.

## కూరగాయల వ్యాపారస్థుల హర్తాళ్

### అమ్మకం పన్నుకు ఆక్షేపణ

ఏలూరు, జూలై 30 : ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, ఎండు చేపలపై అమ్మకం పన్నుకు ఆక్షేపణ తెలియచేయడానికి ఏలూరులో ఈ సరుకులు అమ్మే దుకాణాలన్నింటినీ నిన్న ఇవాళ మూసివేశారు.

ఎండు చేపలపై అమ్మకంపన్ను విధించబడదనీ వాణిజ్యపన్నుల విచారణ సంఘం చేసిన సిఫార్సు ప్రకారం ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, ఎండు చేపలపై అమ్మకం పన్ను రద్దుచేయమని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న జరిగిన సభలో నిర్ణయించిన ప్రకారం చేపల సంఘం తీర్మానించింది. చేపల సంఘానికి అధ్యక్షులు ఈ పాధ్యక్షులుగా శ్రీయుతులు సోమయ్య, పవరపల్లి కొండయ్యగారలు ఎన్నికైనారు.

### గుడివాడలో హర్తాళ్

గుడివాడ, జూలై 30 : ఉలిపాయలు అల్లం, బంగాళాదుంపలపై అమ్మకం పన్ను రద్దుచేయమని ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక కూరగాయల వర్తకులు నేడు హర్తాళ్ చేశారు.

### చీరాలలో

చీరాల, జూలై 31 : బంగాళాదుంపలు, అల్లం ఉలిపాయలపై అమ్మకంపన్ను విధించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా ఈ సరుకు విక్రయించడానికి స్థానిక కూరగాయల వర్తకులు నిన్న తీర్మానించారు. ఈ దుకాణాలను నేడు మూసివేశారు. ప్రజలకు చాలా ఇబ్బంది కలిగింది.

### బందరులో

బందరు, జూలై 30: కూరగాయలపై అమ్మకంపన్ను విధించే పద్ధతికి ఆక్షేపణగా ఈ పట్టణంలోని కూరగాయల వర్తకులు నేడు హర్తాళ్ చేశారు. నిన్న ఆదివారం దుకాణాలు లేవు. ఇవాళ హర్తాళ్ కావడం చాలా అసౌకర్యం కలిగించింది.

### తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, జూలై 29 తాడేపల్లిగూడెంలో దుకాణాలన్నింటినీ నేడు మూసివేశారు. ఒక వస్తువుపై ఒకసారి అమ్మకంపన్ను విధించే పద్ధతి అనులు జరపవలసిన అవసరాన్ని ప్రభుత్వానికి తెలియచేసి, ఉలిపాయలు, బంగాళాదుంపలపై అమ్మకం పన్ను రద్దుచేయమని కోరడం ఈ హర్తాళ్ ఉద్దేశం. వర్తకులకు కలిగే కష్టాలను విధించే పద్ధతిని రద్దుచేసి, దుకాణాల ప్రాంతంలోని రోడ్డును బాగుచేయించమని కోరుతూ ఈ హర్తాళ్ జరిపారు.

## గ్రామోద్యోగులు

### నిర్ణయం కోసం వేచిఉండాలని విజ్ఞప్తి

గుంటకల్లు, జూలై 29: రాష్ట్ర మంత్రితో తాము జరిపిన సమావేశంలోచెప్పినట్లుగా సర్వపక్షాల సమావేశానికి ఎదురు పరిచి, వారి అభిప్రాయం పొందకుండా నే తమనిర్ణయం మంత్రి హోమీ దృష్ట్యా పర్ధారి లెఖ్ఖలను తయారు చేయమని గ్రామోద్యోగులకు విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్ వెంకటస్వామి ప్రకటన చేసి సంకుచ విమర్శించుతూ రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ జ. సంజీవరావు ఒక ప్రకటన చేశారు. ఆగస్టు 5 న జరిగే రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం 12 వ మహాసభ నిర్ణయాలు వచ్చే వరకూ వేచి ఉండమని రాయలసీమ ప్రాంతి గ్రామోద్యోగులకు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సారాబట్టీలపై దాడి: 5 గురి అరెస్టు

ఏలూరు, జూలై 30: మంగళవారం జిల్లాయంతటా సారా రేంజ్ ఇంచార్జి శ్రీ కె. రామారావు ఇన్‌స్పెక్టరు శ్రీ పి. మోహనరావు పలువురు కలిసి శ్రాపర్తిపాడు, నూజివీడు ప్రాంతాలలో సారాయి తయారుచేస్తున్న బట్టీలు నాల్గింటినీ, 10 గాలనుల సారాయి, 486గి గాలన్ల ఊట 17 పీపాలనూ పట్టుకొని, 4 గురిని అరెస్టుచేశారు.

(స్వ. వి.)

గుంటూరులో ఆదివారం ఇళ్ళపై గుర్తింపుకల వ్యాపారం జరుగుతుంది హర్తాళ్ కారణంగా ఆ వ్యాపారమంతా నేడు ఆగిపోయింది. వంటజరిగే ప్రాంతమంతా ప్రశాంతంగా ఉన్నది.





బాగా అదా! ఒకే ఒకసారి తోముకుంటే
కాల్గేట్ డెంటల్ క్రీమ్
85% వంతుల వరకు
దంతక్షయం
దుర్గంధం
కలిగించే
క్రిములను
తొలిగిస్తుంది

కాల్గేట్‌కు నిదర్శనమున్నది! ఒకే ఒక సారి తోముకుంటే దుర్గంధాన్ని తక్షణం అవుతుంది.

ప్రతి రోజూ ఉదయం మొదటిసారిగా కాల్గేట్‌తో పళ్లుతోముకున్నప్పుడే దుర్గంధానికి కారణమైన క్రిములలో నూటికి 85 వంతులను తొలగిస్తుంది. నోటిలో పుట్టే దుర్గంధాన్ని కాల్గేట్ తక్షణమే అవుతుందని పదింట ఎనిమిది విషయంలో ఋజువైంది.

కాల్గేట్‌కు నిదర్శనమున్నది! ఒకే ఒక సారి కాల్గేట్ తోముకుంటే దంతక్షయానికికారణమైన క్రిములను 85% వంతులు తొలిగిస్తుంది

కాల్గేట్ తోముకున్నప్పుడల్లా దంతక్షయానికి కారణమైన క్రిములలో నూరింట 85 వంతులను తొలిగిస్తుంది! దుర్గంధాన్ని కాల్గేట్ తోముకోవడంవల్ల దంతక్షయాన్ని ఎక్కువగా నిరోధించిందని పరిశోధనలలో ఋజువైంది.

కాల్గేట్‌కు నిదర్శనమున్నది! రుచికి దేశంలో మన్ననపొందింది!

కాల్గేట్ కమ్మనిసువాసనే ఇండియామొత్తంలో స్త్రీలు, పురుషులు, బాలబాలికలు కోరుకుంటారు. దేశంలో జరిగిన పరిశోధనలలో సువాసనకు కాల్గేట్‌నే ఎంచుకుంటారని తేలింది.

కాల్గేట్ ఒక్కటే ఈ మూడింటినీ చేస్తుంది: పళ్లను పరిశుభ్రం చేస్తూనే దుర్గంధాన్ని నివారించి, దంతక్షయాన్ని నిరోధిస్తుంది!




ఇండియాలో విశేషంగా అమ్మకమౌతున్న టూత్ పేస్టు
ఎనామెల్ పైజు కాపాడి — అందం చేకూర్చేది

## గణితుల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ ఆషాఢ బు॥ దశమి 1956 సం॥ ఆగస్టు 2 గురువారం సు॥ దశమి 3-31 రో హి 20-54 వర్జ్యం 18-33 ల 14-58 కు వర్జ్యం రా 2-1 ల 3-29 వు.

బు॥ ఏకాదశి ఆగస్టు 3 శుక్రవారం సు॥ ఏకాదశి 7-3 ద్వాదశి రా 3-59 మృ×18-51 వర్జ్యం రా 2-23ల 3-48 వు.

# ఆంధ్రపత్రిక

ఒక రేయని యొకరేంచిని
వరవర నుత్రియము తన మనంబున కగు బా
టొకటుంబు నవిసేయుటనిని
వరాయణము వరమదర్శనపథముంజెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ ఆషాఢ బు॥ దశమి

గురువారం

## వరదల ముప్పు

ఇప్పటికి నెలరోజుల నుంచీ ధారాపాతంగా కురుస్తున్న వర్షాలవల్ల ఏర్పడిన వరదల ఉధృతాన్ని గురించి కృష్ణా జిల్లా నుంచి వస్తున్న వార్తలు అత్యంత ఆందోళనకరంగా వున్నవి. మెట్ట, మాగాణీ పైర్లు విపరీతంగా నష్టపడినవనీ, ఇళ్లు వాకిళ్లు వదలి ముంపుదెబ్బతిన్న గ్రామాలనుంచి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుతున్నారనీ తెలుస్తున్నది. ఒక వైపు కృష్ణానది, మరొకవైపు బుడమేరు ప్రళయోధృతంగా పొంగి వరదట్లు తొక్కుతున్నవి. ఎగువప్రాంతాలలో ఏకధారగా కురిసిన వానలవల్ల తుంగభద్ర కూడా పొంగి తన పూర్ణప్రవాహాన్ని కృష్ణలోకుమ్మరిస్తున్నది. ఈ కారణాలన్నిటివల్లా కృష్ణా నది వరద 1949 నాటి పరిస్థితులను గుర్తుకు తెస్తున్నది. విజయవాడవద్ద ఆనకట్టమీద నీరు దాదాపు 18 అడుగుల ఎత్తున పారుతున్నదంటే, ప్రవాహం ఎంత ప్రమాదకరమైన స్థాయిని అందుకొన్నదో ఊహించవచ్చు.

గన్నవరం, కైకలూరు, గుడివాడ, బందరు, దివి, ఏలూరు, భీమవరం, రేపల్లె తాలూకాలలో పైర్లకు విపరీతమైన నష్టం వాటిల్లింది; చెరువులు తెగిపోవడమే గాక, రోడ్డు రవాణా సౌకర్యాలకు ఆటంకంకూడా ఏర్పడి ప్రజలు దుర్భరావస్థలను అనుభవిస్తున్నారు. కృష్ణాజిల్లాలో వంద ఎకరాలకు తక్కువ నష్టపడని గ్రామమే లేదని బాధ్యతాయుతులైన ప్రముఖులు ప్రకటిస్తున్నారంటే, రైతులు ఏ విధంగా దెబ్బ తిన్నారో గ్రహించవచ్చు.

బుడమేరు వరద వస్తున్నదీ అనగానే రైతులు ఎంత భయభ్రాంతులవుతారో చెప్పవలసిన పనిలేదు. ఇది ప్రతి ఏడాదీ అనివార్యంగా ఏర్పడుతున్న ముప్పే. బుడమేటి వరద వాస్తవంగా రైతుల పాలిటి "దరిద్రదేవతే." వరదల ప్రమాదాన్ని ఒకప్పుడు ప్రజలు కేవలం దైవికమనీ, మనుష్యశక్తికి అతీతమైనదనీ భావిస్తే భావించి వుండవచ్చుగాని, ప్రస్తుత పరిస్థితులలో ఆ విధంగా భావించవలసిన పనిలేదు. ఆధునిక సాంకేతిక శాస్త్ర విజ్ఞానసహాయంతో వరదల ముప్పును నివారించుకోవచ్చు. కరకట్టల, ఆనకట్టల, రిజర్వాయర్ల నిర్మాణం ఇందుకు సహాయపడుతున్నది. భారత ప్రభుత్వం కూడా వరద నిరోధక సంస్థానాన్ని, ప్రాంతీయ సంస్థానాలను ఏర్పాటు చేసి కృషి చేస్తున్నది. వరదల నిరోధానికి దేశవ్యాప్తంగా సాగవలసిన కార్యక్రమంలో బుడమేరు రిజర్వాయర్ నిర్మాణానికి కూడా కేంద్ర ప్రభుత్వం స్థానం కలిపించినప్పటికీ దురదృష్టవశాత్తు అది మన "రాజకీయాల ప్రాణాలెట్టు"గా పరిణమించింది. బుడమేరు వరద నివారణ పథకం సమగ్ర స్వరూపంలో అమలు జరుగుతుందనీ, తరతరాలుగా వస్తున్న ఈ బెడద ఇకనైనా విరగడైపోతుందనీ ఆశించిన రైతులకు ప్రభుత్వం కేవలం వరద మళ్లింపు పథకానికి మాత్రమే శంకుస్థాపన చేసి వూరుకోనడంతో తీవ్ర ఆశాభంగం కలిగింది. రిజర్వాయర్ నిర్మాణం విషయమై పునః పరిశీలన చేస్తామని ఇచ్చిన హామీమాట ఏమైపోయిందో తెలియదు. మొన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కూడా బుడమేరు ప్రస్తావన రాకపోవడం శోచనీయం.

వరద నివారణ పథకాలను అమలు జరపడంలో ఖర్చుపెట్టే డబ్బుమీద తగిన ప్రతిఫలం వస్తుందా రాదా అని సంకోచించవలసిన పనిలేదు. ఏటేటా పంటపొలాలు పాడు కాకుండా వుండడమే పెద్ద లాభం. బుడమేరు వరద దెబ్బ తగిలిన ప్రదేశంలో ఎక్కడికి పోయినా మహాసముద్రం వలె నీరే కనిపిస్తున్నది గాని, మచ్చుకైనా ఒక పచ్చని మొక్క కనిపించడం లేదని శ్రీ కాకాని వెంకటరత్నం చేసిన ప్రకటనను బాధ్యత గలిగిన మంత్రులు గమనించాలి.

బుడమేరువరద భీభత్సాన్ని ఒకసారి ప్రత్యక్షంగా చూస్తే దానికి రిజర్వాయర్ నిర్మాణం ఎంత అవసరమో ఎవరికైనా స్పష్టంగా బోధ పడుతుంది. రిజర్వాయర్ నిర్మాణాన్ని ప్రతిఘటిస్తున్న పెద్దలు ఎందుకో వరదల ఉధృతాన్ని న్యాయంగా చూడకూడదు?

వరద దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వ అప్పులను, విత్తనాలను సప్లయి చేసి ప్రభుత్వం సత్వరమే సహాయపడుతుందని ఆశిస్తున్నాము.

## ప్రాణాలను మించిన ఆస్తులు

### వరదలో కొందరి తాపత్రయాలు

తెనాలి, జూలై 31: ఒకవైపున కృష్ణ వరద ప్రాణాపాయకరంగా ముంచుకొని వస్తున్నా తెనాలి తాలూకా కృష్ణలంకల గ్రామాలలోని ప్రజలు తమ ఆస్తిపాస్తులను, వదలి రాలేకుండా ఉన్నారు. ఏమైనాసరే యిక్కడే ఉంటామని కొందరు మొండిపట్టుదలలో ఉన్నట్లు తెలుస్తున్నది.

ప్రయోజనులు పుతుంబాక శ్రీరాములు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అవుతు సుబ్బారెడ్డి, నిన్న లాంచీమీద కృష్ణలంక గ్రామాలకువెళ్ళి అక్కడి పరిస్థితి చూచివచ్చారు. వారిని మా విలేఖరి కలుసుకోగా, లంక గ్రామాలస్థితి దారుణంగా ఉన్నదని, ముఖ్యంగా కృష్ణాజిల్లాలోని లంకగ్రామాలస్థితి మరీ హృదయవిదారకంగా ఉన్నదని చెప్పారు. తెనాలి ఆర్. డి. ఓ. అజాయ్ కుమార్ బాబులతో 500 ప్రజలను, 500 పశువులను లంకలనుండి సురక్షిత ప్రాంతాలకు చేరవేసి అవసరమైన సహాయం చేస్తున్నారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎం. ఇడి. ఫలితాలు

ఏప్రిల్‌లో జరిగిన ఎం. ఇడి. పరీక్షలో యీ దిగువ రిజిస్టరు నెంబర్లు కలవారు ఉత్తీర్ణులైనారు.

పార్టు 1 (థియరీ పరీక్ష) 1 *8 *4 *5 *6 7.

పార్టు 2 (మౌఖిక పరీక్ష) 1 2 *3 *4 *5 *6 7

* ఈ నెంబరు కలిగిన నెంబర్లు విద్యార్థులు విశిష్టతతో ఉత్తీర్ణులైనారు.

## సూయజ్ పైఒప్పందాలన్నీ పాటిస్తారని నాసర్ హామీ

### అవసరానికి బ్రిటిష్ నౌకలు సిద్ధం: దేనికైనా సిద్ధమేఅని ఈజిప్టుప్రకటన

### అమెరికాలో ఈజిప్టు ఆస్తులు ద్రవ్యాలపై నిర్బంధాల విధింపు

కైరో, జూలై 31: సూయజ్ కాలువకు సంబంధించిన ఒప్పందాలన్నిటినీ ఈజిప్టు అక్షరాలా పాటించగలదని అధ్యక్షుడు శ్రీ నాసర్ ప్రకటించారు.

ఎప్పుడు ఏ అవసరం కలుగుతుందో అనే ఉద్దేశంతో రెండు సైనిక నౌకలకు సిద్ధంగా ఉండాలని బ్రిటిష్ నౌకాశాఖ ఆజ్ఞ ఇచ్చింది.

లండన్‌లో త్రైపక్ష సమావేశ ఫలితాలను ఈజిప్టు నిరీక్షిస్తున్నదనీ, పాశ్చాత్యరాజ్యాలు తీసుకుపోయే ఏ చర్యనైనా సరే అవసరమైతే ప్రతిఘటించడానికి ఈజిప్టు సర్వసన్నద్ధంగా ఉన్నదని ఈజిప్టు విదేశాంగశాఖాధికారి ఒకరు తెలియచేశారు.

తూర్పు ఆసియా బ్రిటన్‌ల మధ్య నడిచే సైనిక నౌకలన్నిటినీ సూయజ్ కాలువ ద్వారా కాకుండా, దక్షిణాఫ్రికాను చుట్టి ప్రయాణించాలని బ్రిటిష్ ప్రభుత్వం ఆజ్ఞ ఇచ్చింది.

అమెరికా హాలండ్‌లలోని ఈజిప్టుకు చెందిన ఆస్తులు ద్రవ్యాలను పూర్వానుమతి లేనిదే వాడకూడదని అమెరికన్ హాలండ్ ప్రభుత్వాలు కూడా ఆజ్ఞ ఇచ్చాయి.

సూయజ్ కాలువ వినియోగానికి 1888 లో జరిగిన ఒప్పందాన్నీ 1954 లో బ్రిటన్‌తో చేసుకున్న ఒప్పందాన్నీ ఈజిప్టు అక్షరాలా మన్నిస్తుందని శ్రీ నాసర్ ప్రకటించారు.

లండన్‌లో బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ సమాలోచనల ఫలితాలు ఏవిధంగావస్తాయో ఈజిప్టు నిరీక్షిస్తోందనీ, పాశ్చాత్యరాజ్యాలు ఏ చర్యలు తీసుకున్నా అందుకు ఈజిప్టు సర్వసన్నద్ధంగా ఉందనీ రాజకీయ వ్యవహారాల అధికారి శ్రీ ఆలీసబ్రీ ప్రతికావిలేఖరులతో చెప్పారు.

సూయజ్ కాలువలో రవాణా యథావిధిగా సాగిపోతోందన్నారు. ఎప్పటికప్పుడు ఓడలు చెల్లించవలసిన సుంకాలను లండన్, పారిస్, కైరో నగరాలలో చెల్లిస్తున్నారని చెప్పారు.

### "బ్రిటన్ నౌకాశాఖ చర్యలుతీసుకుంది"

లండన్, జూలై 31: బ్రిటిష్ నౌకాశాఖ "కొన్ని చర్యలు" తీసుకున్నట్లు ఇవాళ ప్రకటించింది.

అనేక నౌకలకు చెందిన నావికులను వెంటనే రావలసిందని బ్రిటిష్ నౌకాశాఖ ఆజ్ఞ ఇచ్చినమాట నిజం కాదని నౌకాశాఖ అధికారి ఒకరన్నారు.

రెండు సైనిక వాహక నౌకలను చర్యలకు సిద్ధంగాఉండమని ఆజ్ఞ ఇచ్చిన మాట నిజమేనా అని విలేఖరులు ప్రశ్నించారు. అది నిజమనికొనికాదని కాని అధికారి చెప్పలేదు.

### సైనిక చర్యలు తప్పక పోవచ్చు

ముందు రాజకీయ, ఆర్థిక చర్చలు తీసుకోడం తథ్యం అనీ, కాని చివరకు సైనిక చర్యలు కూడా తీసుకోడం తప్పక పోవచ్చనీ, త్రైపక్ష సమావేశానికి సన్నిహితులైన అధికారులు చెప్పున్నారు.

శత్రు విధిస్తారని పెదిరించి సూయజ్ కంపెనీ ఉద్యోగులు దాదాపు 1300 మంది చేత పని చేయించుకుంటున్నందుకు ఈజిప్టుపై పాశ్చాత్య రాజ్యాల క్రోధానికి మితి లేకుండా ఉందని నీరు తెలియపరిచారు.

తూర్పు ఆసియా, బ్రిటన్‌ల మధ్య పడుతున్న నౌకలను బ్రిటిష్ సైనిక వాహక నౌకలను సూయజ్ కాలువ ద్వారా ప్రయాణం చేయవద్దనీ, ఆఫ్రికాను చుట్టి ప్రయాణం చెయ్యాలనీ బ్రిటన్ ఆజ్ఞ ఇచ్చింది.

అంటే ఈ నౌకలు అదనంగా నాలుగు వేల మైళ్లు ప్రయాణం చెయ్యాలన్న మాట.

### ప్రమాదకరమైన సమస్య

ప్రస్తుతం అన్నిటికంటే ప్రమాదకరంగా కనపడుతున్న సమస్య ఒకటుంది. సూయజ్ కాలువ ద్వారా పోతున్న ఓడలన్నీ ఎప్పటిలాగే పాత సూయజ్ కంపెనీ పేరనే సుంకాలు చెల్లిస్తున్నాయి. అయినా ఈజిప్టు అధికారులు వీనిని ఆపడంలేదు.

కాని ఇలా ఆర్థికోద్యోగులు నిలవడం అసంభవం. ఓడలన్నీ పోనిచ్చి, చెల్లు రాకపోతే ఈజిప్టు ఊరుకోడం కష్టం. ఈజిప్టు ప్రభుత్వం స్థాపించిన సంస్థకే సుంకాలు చెల్లించాలని ఈజిప్టు పట్టుబట్టిందంటే, అప్పుడు సంఘర్షణ తప్పక పోవచ్చు. అలా చెల్లించడంలేదని ఈజిప్టు ఏ నౌకలనైనా నిలిపివేస్తే, తగిన చర్య తీసుకోడానికి బ్రిటిష్ సైనిక వాహక నౌకలు సిద్ధంగా ఉన్నాయి.

అవసరమైతే సరకులనీ ప్రయాణీకుల్నీ తీసుకుపోయే నౌకల్ని కూడా సూయజ్ ద్వారా కాకుండా, ఆఫ్రికా చుట్టి పంపవలసిందని నౌకలకంపెనీలన్నిటికీ బ్రిటిషు రవాణా మంత్రి సలహాఇచ్చారు. ఇవాళ రవాణా మంత్రి మరోసారి బ్రిటిషు నౌకలకంపెనీ యజమానులను కలుసుకుని సంప్రదింపులు జరిపారు.

విమాన, వాహక నౌకలు రెండింటిని బ్రిటిషు ప్రభుత్వం చర్యలకు సిద్ధపరిచిందని ఒక బ్రిటిషు వార్తా సంస్థ తెలియపరుస్తోంది.

మలయా యూరాప్‌లమధ్య సరుకు ఓడలు, ప్రయాణీకుల ఓడల నడిపే నౌకకంపెనీ లన్నిటిలోకీ పెద్దదైన "బూఫెనెల్ లైన్" తన నౌకలన్నిటినీ ఎడెన్ మొదలు పోర్ట్ సయిద్ వరకు కల ఏరేవులకు కాని, తూర్పు మధ్యధరా సముద్రపు రేవులకు కాని పోవద్దని తన నౌకలకు ఆజ్ఞఇచ్చింది.

### అమెరికాలో ఈజిప్టు ద్రవ్యాల స్తంభన

వాషింగ్టన్, జూలై 31: అమెరికాలో ఈజిప్టు ప్రభుత్వానికీ, సూయజ్ కాలువ కంపెనీకి చెందిన ఆస్తులు, ద్రవ్యాలన్నిటినీ స్తంభింపచేసి, తాత్కాలికపు లైసెన్సింగ్ పద్ధతి అనుసరించాలని అమెరికన్ కోశాధికార శాఖ ప్రకటించింది.

సూయజ్ కంపెనీని ఈజిప్టు జాతీయం చేసిన దానికంటె, ఈజిప్టు ఆస్తులను నిధులను బ్రిటన్ స్తంభింపచెయ్యడం మరింత తీవ్ర చర్య అని అమెరికాలో భావిస్తున్నారు.

సూయజ్ కంపెనీ ఆస్తులు నిధులపై ఎవరికీ అధికారం ఉందో తేలే వరకూ, వీనితో వ్యవహారాలు జరగనివ్వరని అమెరికన్ కోశాధికారశాఖ తెలియపరిచింది.

అయితే ఈజిప్షియన్ వ్యక్తిగతమైన ఆస్తులు నిధులకు ఇది వర్తించదు.

### హాలండ్ బాంకు ఆజ్ఞ

ఆంస్టర్డామ్, జూలై, 31: ఈజిప్టు ఇంకెంతమాత్రం స్టెర్లింగ్ ద్రవ్యప్రాంతానికి చెందిన దేశంకాదని బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ తెలిపినందువల్ల, ఈజిప్టు ఈజిప్టుతో హాలండ్ వ్యవహారాలు స్టెర్లింగ్ ద్రవ్యంలోకాక ఇతర విదేశీ ద్రవ్యాలలోనే జరగాలని నెదర్లాండ్స్ బాంకు ప్రకటించింది.

### తమకే చెల్లించాలని కంపెనీ ఆదేశం

టోకియో, జులై 31: ఓడలు సుంకాలను లండన్, పారిస్‌లలో తమ కంపెనీ పేరనే చెల్లించాలికాని ఈజిప్టు ప్రభుత్వం నియమించిన సంస్థ పేర చెల్లించకూడదని ఒక జపాన్ ఓడల కంపెనీకి సూయజ్ కంపెనీ ఆదేశమిచ్చింది.

ఇంతవరకు సుంకాలను ఓడలు కాలువకుండా ప్రయాణించే సుంకాలు లండన్‌లో స్టెర్లింగ్ ద్రవ్యంలో చెల్లిస్తూవచ్చారనీ, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌ల సమాలోచన లేదో తేలే వరకూ, అలాగే చెల్లించగలరనీ యీ జపాన్ ఓడల కంపెనీ అధికారులు తెలియచేశారు.

ఉభయులూ చెల్లించాలంటే ఏం చెయ్యాలో అని ఓడల యజమానులు శంకిస్తున్నారు.

ఈజిప్టు స్టెర్లింగ్ నిధులను బ్రిటన్ స్తంభింపచేసినందువల్ల, ఇంక ఈజిప్టుతో వ్యాపారంలో స్టెర్లింగ్‌కాకుండా ద్రవ్యాన్ని వాడే విషయమై జపాన్ ఈజిప్టుతో సమాలోచనలు చెయ్యక తప్పని పరిస్థితి వచ్చిందని జపాన్ విదేశాంగ శాఖాధికారి ఒకరు అన్నారు. త్వరలో యీ విషయమై బ్రిటన్‌తో మరొక చర్చ జరగలదని తెలియజేశారు.

పారిస్, జూలై 31: సైనిక కార్యక్రమం అమలు జరిపి, శత్రువులను పెదిరించి సూయజ్ కంపెనీకి చెందిన 1800 మంది ఉద్యోగులచేత ఈజిప్టు ప్రభుత్వం పని చేయిస్తున్నదనీ, ఇది ఉద్యోగుల వ్యక్తిగత హక్కులకు భంగకరమనీ సూయజ్ కాలువకంపెనీ ఒక ప్రకటన చేసింది.

ఈ ఉద్యోగుల్లో 850 మంది ఫ్రెంచివారు, 155 మంది బ్రిటిష్ వారు, 900 మంది ఇతర యూరోపియన్‌లు ఇద్దరు అమెరికన్‌లు ఉన్నారట.

### సూయజ్ కాలువ వ్యర్థమై అశ్రద్ధ చెయ్యలేదు

సూయజ్ కాలువను రేవులను వృద్ధి పరచలేదని ఈజిప్టు ప్రభుత్వం చేసిన ఆరోపణను సూయజ్ కంపెనీ ఖండించింది.

కాలువ అభివృద్ధి కార్యక్రమాలలో ఎనిమిదవ కార్యక్రమంలో మొదటి ఘట్టం అప్పుడేపూర్తయిందనీ, ఇందులు 1800 కోట (ఫ్రాంకులు (సుమారు 120 (ఫ్రాంకులైతే డాలరు) ఖర్చు పెట్టారనీ కంపెనీ తెలియచేసింది.

## డలెస్ లండన్ ప్రయాణం

వాషింగ్టన్, జూలై 31: సూయజ్ కాలువ పరిస్థితిని చర్చించడానికి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డలెస్ హఠాత్తుగా లండన్‌కు ప్రయాణమై వెళ్లారు.

[జర్నలిస్టు నిన్నటివరకూ చెపుతూ వచ్చారు.]

ఒకటి రెండు రోజుల్లోనే తిరిగి వచ్చెయ్యగలరని శ్రీ డలెస్ చెప్పారు.

## తీవ్రచర్యలకు అమెరికా వైముఖ్యం

ఈజిప్టుపై తీవ్రచర్యలు తీసుకోనాలని బ్రిటన్ ఫ్రాన్స్‌లు పట్టుబడినటయితే అమెరికా ఒప్పుకోదని విశ్వసనీయులు అభిప్రాయపడుతున్నారు. తీవ్ర చర్యలు తీసుకుంటే అరబ్ రాజ్యాలన్నీ పాశ్చాత్యులతో విరోధం తెచ్చుకుంటాయని అమెరికా భయం. ఇప్పటికే బాగ్దాద్ కూటానికి కెందిన ఇరాక్ ప్రభుత్వం, సూయజ్ కంపెనీని స్వాధీనపరుచుకున్న ఈజిప్టును సమర్థించడం మొదలు పెట్టింది.

పాకిస్తాన్ ప్రధానమంత్రి ఈ విషయంలో ఏ అభిప్రాయం చెప్పలేదు. "ఆలోచిస్తున్నాం" అన్నారు.

టర్కీ ప్రధానమంత్రి ఈజిప్టు చర్య మంచిచెడ్డలను తిర్కించలేదు. కాని సూయజ్ కాలువపై అంతర్జాతీయ ఆధ్వర్యం ఉండడం మంచిదన్నారు.

అమెరికా ఇవన్నీ గమనించే తీవ్ర చర్యలుతీసుకోడానికి బదులు, కంపెనిని స్వాధీనపరుచుకునే హక్కు ఈజిప్టుకు ఉన్నదని గుర్తిస్తూ, అ కాలువను అన్నిజాతులూ స్వేచ్ఛగా వినియోగించడానికి వీలుగా ఒక పథకతీయారు చేసిందని.ఒక అమెరికన్ పత్రిక తెలియచేస్తోంది.

ఆర్థిక తీవ్రచర్యలకు దిగితే బాండుంగ్ రాజ్యాన్నీ ఈజిప్టును సమర్థిస్తాయని అమెరికా అనుమానం.

### శాంతియుత పరిష్కారం: శ్రీ కృష్ణమేనన్ సూచన

లండన్, జూలై 31: ఈజిప్టుపై చర్యలు తీసుకోవాలని ప్రయత్నించడం అవివేకమనీ, భారతదేశం బర్మాలోంచి తిప్పకున్నట్లే ఈజిప్టుతో శాంతియుతంగా రాయబారాలు జరిపి అందరికీ సమ్మతమైన ఒప్పందం కుదుర్చుకోడం అవసరమనీ రష్యా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కృష్ణమేనన్ హితవు చెప్పారు.

ఈజిప్టు ప్రజలు నిర్మించిన సూయజ్ కాలువపై ఈజిప్టు సార్వభౌమత్వాన్ని గుర్తించాలన్నారు.

## న్యూజిలాండ్, థాయ్‌లాండ్‌ల అభిప్రాయాలు

సూయజ్ కంపెనీని ఈజిప్టుస్వాధీనపరుచుకున్నందువల్ల ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని న్యూజిలాండ్ ప్రభుత్వం అభిప్రాయపడింది.

ఈసమస్యను భద్రతా మండలికి ఒప్పగించాలని థాయ్‌లాండ్ (సయాం) విదేశాంగమంత్రి అన్నారు.

సూయజ్ కాలువపై అధికారాన్ని పక్కరాజ్య సమితికి ఒప్పగించి, కాలువను పైచెప్పే ఆదాయాన్ని, ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజలకోసం వినియోగించాలని 28 దేశాల పార్లమెంటు సభ్యులతో ఏర్పడిన అనధికార సంస్థ "ప్రపంచ పార్లమెంటు సభ్యుల సంఘం" సూచించింది.

మొగతా అంతర్జాతీయ జలమార్గాలకు కూడా ఇదే ఏర్పాటు జరగాలని సూచించింది.

## ఢిల్లీలో, ఈజిప్టు రాయబారి సమాలోచనలు

న్యూఢిల్లీ, జూలై 31: భారత దేశంలో ఈజిప్టు రాయబారి ఇవాళ భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ దత్ సుకలుసుకున్నారు. ఈజిప్టు రాయబారి భారత అధికారులతో సంప్రదిందడం ఇది రెండోసారి.

## తూర్పు మధ్యధరా ప్రాంతంలో బ్రిటిష్ బలాలు

లండన్, ఆగస్టు 1: తూర్పు మధ్యధరా సముద్రంలోని తన స్థావరాలన్నిటిలో సైనిక, నౌ, వైమానిక బలాలను కొంత కేంద్రీకరిస్తున్నట్లు బ్రిటిష్ యుద్ధశాఖ ప్రకటించింది.

ఇంతవరకూ ఓడలన్నీ కొత్తగా రూపేణా, లండన్, పారిస్, కైరోలలో కొత్తి సూయజ్ కంపెనీ పేర చెక్కులద్వారానూ చెల్లిస్తున్నారని శ్రీ బ్రీ చెప్పారు. కొత్త సంస్థ పేర చెల్లించడానికి ఇంతవరకూ ఏ ఓడకానీ కంపెనీకానీ నిరాకరించలేదన్నారు.

[కొత్త సంస్థపేర సుంకాలు చెల్లిస్తే, ఓడల కంపెనీలకు పాత సూయజ్ కంపెనీ న్యాయస్థానాల్లోదావా తీసుకురాగలదని బ్రిటిష్ అధికారులు చెప్పారు.]

# ప్రాంతీయ మండలులే సంఘర్షణల సమస్యలను తేల్చుతాయని హామీ

## బొంబాయి సమస్యకూడా ఒక దోవకు వస్తుంది

## లోక్‌సభ 'రాష్ట్రాల బిల్లు' చర్చలో శ్రీ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 31: బొంబాయి నగరం భవిష్యత్తును నిర్ణయించే అంతిమ అధికారం తేల్చడంలో ఆ నగరం ప్రజల భావాలు ఎట్లా వున్నాయో గ్రహించినా, జనవాక్యం మొదలైన జటిలపద్ధతులను అనుసరించడం అంటూ వుండదని జాతీయాంగ మంత్రి పండిత పంత్ నేడు లోక్ సభలో మహారాష్ట్రులకు ఒక హామీ ఇచ్చారు.

జనభావం ఎట్లా వుందో పసిగట్టి ఆదరంగా ఆ భావం ప్రకారమే అప్పుడు కేంద్ర ప్రభుత్వం వ్యవహారం జరిపించగలదని మాట ఇచ్చారు.

ఇవ్వాళ్ల లోక్‌సభ ఈ బిల్లును గూర్చిన అంశం వారీ చర్చకు ఆమోదించింది. ఇంతి వరకు జరిగిన చర్చకు పండిత పంత్ నేడు సమాధానం ఇచ్చారు. అనంతరం అంశం వారీ చర్చ ప్రారంభమైంది.

ఇంతకు ముందు జరిగిన చర్చలో ఆయా రాష్ట్రాలమధ్య సరిహద్దుల తగాదాలను గురించి పక్షాలు సరిహద్దు సంఘాలను చట్టరీత్యా నియమించాలని కోరారు. పండిత ఈ సూచనను తిరస్కరించారు. వాకు ఇట్టి సంఘాలంటే ప్రేమకాదు. బిల్లులో ప్రాంతీయ సంఘాలు ఈ వ్యవహారాలను తేలుస్తాయని వుంది. కొత్తరాష్ట్రాలు ఏర్పాటు అయిన తిర్వాతి, ఆ సంఘాల ద్వారా ఈ సరిహద్దుల సమస్యలు పరిష్కారం అవుతాయని వాంఛిస్తున్నానుఅన్నారు. ఈ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణం వ్యవహారాన్ని విజ్ఞాన వ్యాపకయంత్రమీరంతా పరిశీలించాలి. అట్లా చేస్తే సప్పుడే దేశం ప్రతిష్ఠ పెరుగుతుంది అని అందరికి విజ్ఞప్తిచేశారు.

### అంధ్రకు అన్యాయం

ఇప్పటికి ఈ బిల్లును గూర్చి ఆరు రోజులుగా చర్చ జరుగుతోంది. ఇవ్వాళ్ళటి చర్చలో శ్రీ బి. యస్. మూర్తి, మహారాజా రాజేంద్ర నారాయణ్ సింగ్ దేవ్, శ్రీ రాధారమణ్, శ్రీ రిఖుబీర్ సరయ్ మిశ్రా, శ్రీ బి. సి. దాస్, శ్రీ బి. హెచ్. ఖుర్షేకర్, శ్రీ పి.ఆర్. పాటిల్, శ్రీ రాంసహాయ్ తివారీ, ఆచార్య డి. సి. శర్మ, శ్రీ శివమూర్తి స్వామి, శ్రీ ఆర్. ఎస్. దివాన్, సర్దార్ ఇక్బాల్ సింగ్, శ్రీ కె. ఎస్. రాఘవాచారి, శ్రీ రిషాంగ్ కీషింగ్ ప్రభృతులు మాట్లాడారు. జాతీయాంగమంత్రి చర్చకు సమాధానం ఇచ్చిన అనంతరం ప్రారంభమైన అంశవారీచర్చలో డా॥ లంకా సుందరం, శ్రీ బి. రామచంద్రా రెడ్డి, శ్రీ కె. ఎస్. రాఘవాచారి ప్రభృతులు మాట్లాడారు. శ్రీ రామచంద్రా రెడ్డి ఆంధ్రుల ఎరువు సభను ఎందుకు నిరాకరిస్తున్నదీ తమకు తెలియడంలేదని బళ్లారివిషయంలో ఆంధ్రుల అభిప్రాయాన్ని సమీక్షి పరిశీలనసంఘం ఉదారంగా పరిశీలించలేదని అన్నారు.

శ్రీ రాఘవాచారిగూడా బళ్ళారి, మడకశిర, పావగడ ప్రాంతాలను ఆంధ్రలో చేర్చాలని కోరారు. రాజోలి బండ ప్రాజెక్టు ఇప్పుడు కర్ణాటక ప్రాంతంలోవుంది. ఆ ప్రాంతాన్ని తిరిగి ఆంధ్రలో చేర్చాలని శ్రీ రాఘవాచారి సూచించారు.

### శ్రీ గోపాలరెడ్డి హామీలు

ఇతిపూర్వం జరిగినచర్చలో మాట్లాడుతూ శ్రీ రాఘవాచారి ఆంధ్రం తెలంగాణాలను ఏకంచేసినందుకు కేంద్రాన్ని అభినందించారు. అయితే తెలంగాణా కాంగ్రెస్ నాయకులకు శ్రీ గోపాలరెడ్డి ఏమిటో హామీఇచ్చారట; ఆ సంగతిని సభవారికి తెలియజేయలేదు. ఇది నిజంగా విచారకరం అన్నారు. ఇతరరాష్ట్రాలలో ఇంకా అనేక తెలుగుప్రాంతాలు వున్నాయని, ఆ అన్నింటిని ఆంధ్రలో చేర్చాలని, సరిహద్దు సంఘాలను వేసి, సరిహద్దు తగాదాలను పరిష్కారంచెయ్యాలని, ఒక గ్రామంలో నూటికి 60 మంది ఏ భాష మాట్లాడేవాళ్లువుంటే, ఆ గ్రామాన్ని ఆ భాషారాష్ట్రంలో చేర్చడం తగునని సూచించారు.

### పరిశీలనసంఘంలో గూడా ఒత్తిడి

అంశం వారీ చర్చకు ముందు మాట్లాడుతూ శ్రీ ఆచార్య కృపలాని పమిష్టి పరిశీలన సంఘంలో జరిగిన తతంగాన్ని పక్షపాతి వారి ముందుపుంచారు. ప్రధానమంత్రి బొంబాయి ప్రకటనతో అన్నివిషయాలు తేలిపోయినట్లే ఈ సంఘం వ్యవహరించింది. అదీ కాక ఇక్కడ గూడా కాంగ్రెసు సభ్యులకు "విప్" అడేశాలు వచ్చాయి. పార్లమెంటులో ఈ పని జరగవచ్చుగాని, పరిశీలనా సంఘాలలో యీ ఒత్తిడి ఏమిటో తెలియకుండా వుంది. అదికాక అనలయిన విషయాలను గురించి వివిధమైన చర్చగాని జరగనేలేదు అన్నారు. ఇన్ని కారణాలు చెప్పి యీ వ్యవహారాన్ని ఒక 12 నెలలపాటు వాయిదా వేయవలసిందిగా సూచించారు.

## 14 సందర్భాలలో చర్చ

ఇక యీ ఆరురోజులుగా జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ పండిత పంత్ ఇలా చెప్పారు: ఈ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణం విషయంలో ప్రభుత్వం నిరంకుశంగాను, రాజ్యాంగ విరుద్ధంగాను వ్యవహరించిందంటున్నారు. అది నిజంకాదు. పైగా అతిగా ప్రజాస్వామ్య పద్ధతిని అనుసరించింది. అందువల్ల ఇంతి గోలగా వుంది. ప్రతి సమస్యను గూర్చి అందరి అభిప్రాయాలు తెలుసుకోడానికి ప్రయత్నించాము. అందరి సలహాలు పుచ్చుకున్నాము. ఈ సభలో నేగాక, మంత్రి మండలిలో గూడా కూలంకషంగా చర్చించాము. అయినా అసమానాలు తలలేదు. ఈ అన్ని సంగతులను గురించి మంత్రిమండలి 14 సందర్భాలలో చర్చ జరిగింది. బొంబాయి నగరం వ్యవహారంలో సంబంధం ఉన్నవారు తమ అభిప్రాయాలను గూడా తెలియజేశారు. మంత్రి మండలి ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఈ సంఘసూచనకాకి ఇతర మంత్రులు గూడా అప్పుడప్పుడు హాజరవుతూ వచ్చారు. అటరి ఈ ఉపసంఘం నిర్ణయాలుచేస్తూ వచ్చింది. ఆ నిర్ణయాలను మంత్రిమండలి ముందు బిల్లు రూపంలో తియారుచేసిపెట్టింది. ఈ బిల్లును అ[illegible] పరిశీలించింది. ఆమోదించింది. ప్రతి అంశాన్ని గూర్చి చర్చ జరిగింది. ప్రతి అంశం ఆమోదించబడింది. బిల్లు ఇప్పటికి ఈ రూపం అట్లా వచ్చింది. ఇంత జరిగిన తిర్వాతి ఇందులో ఏదో అంతా హడావిడిగా జరిపించారన్న అనుమానానికి తావులేదు.

అయితే మంత్రిమండలి నిర్ణయాలను అందరు మంత్రులు ఆమోదించలేదు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి అభిప్రాయ భేదాలు వుంటూనే వుంటాయి. వాటిని చూచి కోపం పడగూడదు. ద్వేషం పెంచుకోకూడదు.

### బొంబాయి నిర్ణయం

కొంతమంది మహారాష్ట్రం అంటే విద్వేషంతో ప్రవర్తించిన

## [illegible]లో [illegible]రంగం

([illegible] తరువాయి)

[illegible]మ్ము. ఆంగుకు వాకు [illegible] వుంది. ఇదంతా వాకు [illegible] వుంది. ఈ గోలలో ఆతి [illegible]క వత్తితో సంబంధం [illegible]ప్పింది. అయన సభ్యుడి [illegible]ని సంప్రాప్తి అయిన. [illegible]అయిన కేంద్రం నుంచి [illegible] ఇది వాకు కష్టంగా [illegible] కొయ్యాలిగింది అంతా [illegible] శ్రీ దేశ్ ముఖ్ మేము [illegible] మన్నారు. అది [illegible]లాగ కపెన్ని కలిగిం[illegible] వాయలేని మాటలు [illegible] అదికాక శ్రీ దేశ్ ముఖ్ కు [illegible] కేంద్రపాలనం ఎందుకు [illegible] కాళ్ల ఆర్థం కాకుండా [illegible] పోరాటాయి తేను [illegible] ఖమోరాష్ట్రం తేను [illegible]. తేరం అంతా తేను [illegible]. అందరి తేమం బొం [illegible]లో మునిపడి వుంది. [illegible] పాడుచేసే ఏ పని కం [illegible] సంవత్సరాల తరు [illegible] గూర్చి పునః విచా [illegible] యివ్వకపోతే, [illegible] మహారాష్ట్రానికిగాని, పెద్ద [illegible]కి గాని జరిగే [illegible]కోదు. ఇందులో [illegible] ఉంటుంది ఉద్రే [illegible] ఇందు [illegible] తేవలి ఖచ్చితంగా తెలు [illegible] సుంత్రిమండలిలో [illegible] జరగకపోయినట్లయితే [illegible] ఆందోళనకు దిగుతున్నారు. [illegible] ఆందరికి సలహాలను [illegible] ప్రయత్నం చేసింది. [illegible] తీర్మానాలే తుది నిర్ణ [illegible]లను కలిపేదన్నా పని [illegible] నిరసించారు. [illegible] మహారాష్ట్రులకు [illegible] యిగాని, విడ [illegible] అన్నాను. [illegible]లేదు. మహారా [illegible] వాకు అమేయ [illegible] వారికి జాతేకి [illegible]లివిగూడా [illegible] తేను అన [illegible] కాదు. కాని [illegible] అని, విశ్వ [illegible] అని [illegible] శ్రీ దేశ్ [illegible] అని వుంటే, [illegible] వాకు [illegible] కూడా మహా [illegible] చెప్పుకొని, [illegible] అని అనిపించారని [illegible] ఇక ఆ భయం [illegible] మహారాష్ట్రులకి. ఉత్తర [illegible]. కేంద్రం రాష్ట్రాలతో [illegible] పుట్టాయి. మహా [illegible] వాకు అభాది సంబంధాలు [illegible] అయితే మాతో వుండు. [illegible] తేను మీతో నే వున్నాను. [illegible] యిన గూర్చి తెస్తాను. [illegible] శ్రీ దేశ్ ముఖ్ ఇంకో ఆరో పణ [illegible]. బొంబాయిలో రాజ [illegible] అధికంగా వుంటాయి. [illegible] మహారాష్ట్రానికి రాకుండా [illegible] బొంబాయిని కేంద్రం [illegible] వుంచారు. అని ఆయన [illegible]న్నారు. త్వరలో రాజ్యపరిపాలన [illegible] ఈ అన్ని విషయాలను గురిం[illegible] అలా చిట్టింది. ఈ లోపల మహా [illegible] ప్రాంతానికి కేంద్రం నుంచి [illegible] రాజ్యభాగం పనా నే [illegible]ంది. అదికాక పరిశ్రమల [illegible] కార్పొరేషన్ బొంబాయి [illegible] వుంది. దాన్ని మహారాష్ట్రానకు [illegible] వారికి కష్టం అవుతుందని బొం [illegible]లోనే వుంచాలని నిశ్చయిం [illegible]న్నాం. పైగా ఈ కార్పొరేషనకు [illegible] మహారాష్ట్రం ఇచ్చిన డబ్బును దానికి [illegible] ఇస్తున్నాము. ఇంతకన్నా ఔదా [illegible]ర్యం చూపించడం ఎల్లాగో వాకు [illegible] తెలియకుండా వుంది.

శ్రీ దేశముఖ్ ప్రసంగంవల ఇంకో [illegible] పెరుగుతూ జరిగే అవకాశంవుంది. బొంబాయిలో అందరిమధ్య సయోధ్య ఏర్పడకుండా ఈ ప్రసంగాన్ని ఇతి [illegible]లు ఉపయోగించుకుంటారు. బొంబా [illegible]లో ఐకమత్యాన్ని మేము కాంక్షి [illegible]స్తున్నాము. అందుకు తగినవైద్యం ఉద్రే [illegible]కాలను రెచ్చగొట్టటం కాదు. విష [illegible]యాన్ని ఆయన గుర్తుకోణంద్వారా పరి [illegible]లించలేదు. లఘుకోణం ద్వారా [illegible]చూచారు. ఆయన అట్లు చేశారంటే [illegible] వాకు ఆశ్చర్యం వెయ్యడంలేదు. ఆయన [illegible]పుణుడు. నిపుణులు అట్లా నేచూస్తా [illegible]రు. బాల్కీయవహారం రైలుబండి వతుగా [illegible]వుంటుంది. పట్టాలమీద వున్నంతవరకు [illegible] రైలుఇంజను ఎంత ఖరువన్నా లాగు [illegible]తుంది. పట్టాలు తప్పిందా, పడి [illegible]తుంది.

ఇంతకీ అందరికీ కావలసింది బొం [illegible]యి క్షేమంగా వుండాలన్నది అది [illegible]కానికి ఆస్థిలాంటిది ఎక్కడవున్నా దాని అభివృద్ధి అంతా కృషిచేయ [illegible]వలసి వుంది. అందుకు అందరు పని చెయ్యాలి. బొంబాయినుంచి మహా [illegible]లను వళ్ళిగొడతారన్న భయం [illegible]కొంచికి వుంది అది అనవసరం. అటు [illegible]వంటి పిచ్చి పేషాలను కేంద్రంఎన్నడూ [illegible]హించదు. ఆ విషయంలో ఎవ్వరి [illegible]భయం అక్కరలేదు.

## పత్రికా మండలి

### సివిల్‌కోర్టు అధికారాలతో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 31 : పత్రికా స్వాతంత్ర్యాన్ని కాపాడడానికీ, వార్తాపత్రికల ప్రమాణాన్ని అభివృద్ధి చేయడానికీ ఉద్దేశించే పత్రికా మండలి ఏర్పాటు బిలును రాజ్యసభలో సమాచార శాఖామంత్రి డాక్టరు కేస్కర్ ప్రతిపాదించారు. ఈమండలికి సివిల్ కోర్టు అధికారాలు ఉంటాయి మీరు విచారణజరిపి, ఒక పత్రికపై అభిశంసన తెలపడానికి అవకాశం ఉంటుంది.

ఈమండలిలో అధ్యక్షుడు కాక 25 మంది సభ్యులుంటారు. అధ్యక్షుని రాష్ట్రపతి నియమిస్తారు. పత్రికా రచయితలు నుంచి 18 మందిని ఎన్నుకొంటారు. వీరిలో ఆరుగురికి తక్కువ కాకుండా సంపాదకులు ఉంటారు. విద్య, సాంస్కృతిక రంగాలలో అనుభవంగలవారు ఇద్దరు, సాహిత్యసంస్థ ప్రతినిధిఒకరు, లోక్ సభ సభ్యులిద్దరు, రాజ్యసభ సభ్యుడు ఒకరు, పత్రికా నిర్వాహకుల నుండి ఆరుగురు ఈమండలిలో సభ్యులుగా ఉంటారు. లోక్ సభ సభ్యులను సభాపతి, రాజ్యసభ సభ్యుని ఈ సభాధ్యక్షుడు నియమిస్తారు. ఉపరాష్ట్రపతి, లోక్ సభ, పత్రికా మండలి అధ్యక్షులు ఇతర సభ్యులను నియమిస్తారు. పత్రికా రచయితల, పత్రికా నిర్వాహకుల సంఘాల నుంచి పంచిన జాబితాల ప్రకారం ఆయా వ్యక్తులను ఎన్నుకొంటారు.

పత్రికా స్వాతంత్ర్యాన్ని నిలపడమూ, వార్తాపత్రికల ప్రమాణాన్ని అభివృద్ధి చేయడమూ ఈ మండలి లక్ష్యం. ఇందు కవసరమైన పథకాలను వార్తాపత్రికలకు ఈ సంస్థం ఇస్తుంది పత్రికల నిర్వహణకు, పత్రికా రచయితలకు నిబంధనల ఏర్పాటు, ప్రజల అభిరుచి కనుగుణంగా వార్తల ప్రచురణ పత్రికా రచయితల గురుతర బాధ్యతలను గుర్తించేటట్లు చేయడం, విదేశ వార్తలను దేశ వాతావరణాని కనుగుణంగా ప్రచురించడం, పత్రికారచనలో తగిన శిక్షణ ఏర్పాటు, వివిధ తరగతుల పత్రికలకూ సమన్వయం కుదిర్చడం, పత్రికా నిర్వహణలో గుత్త వ్యాపారాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసికొనడం మొదలయిన విధులను ఈ మండలి నిర్వర్తిస్తుంది.

నిబంధనలను అతిక్రమించే పత్రికలపై విచారణ చేసే అధికారాన్నికూడా ఈ మండలికి ఇచ్చారు. పత్రికానిర్వాహకుల నుంచి అవసరమైన సమాచారాన్ని ఈ మండలి కోరవచ్చు. విచారణ జరపడానికి ఈ మండలికి సివిల్ కోర్టు అధికారాలున్నాయి. పాత్రికుల విచారణ వివిధ పత్రికల పరిశీలన మొదలైన విషయాలపై వీరికి అధికారం ఉంటుంది. విచారణ జరిపిన అనంతరం, ఒక పత్రికపై అభిశంసనను ఈ మండలి తెలియజేస్తుంది.

### పుటలను బట్టి దరలు

పై బిల్లుతో పాటు పుటలను బట్టి పత్రికల ధరను నిర్ణయించే మరోబిల్లును శ్రీ కేస్కర్ ప్రతిపాదించారు. పత్రికలైజు, అందులో ప్రకటనలకు, వివిధ వార్తలకు ప్రత్యేకంచదలచిన స్థలమూ మొదలయిన వాటిని ఈ బిల్లు నిర్ణయిస్తుంది.

ఈ శాసనం ఐదేళ్లపాటు అమలులో ఉంటుంది. ఐతే, తిక్కువ మొత్తాలతో నడచే పత్రికలకు తగిన అవకాశం యివ్వడానికీ, వివిధ పత్రికల న్యూస్ ప్రింట్ లేకుండా ఉండడానికీ, అవసరమని భావించినప్పుడు ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేసే పద్ధతుల్లో కూడా ఉంది.

దిన, వార, పక్ష, మాసాది వివిధ తరగతుల పత్రికలకు వేరు వేరు నిబంధనలను రూపొందిస్తారు. ఈనిబంధనలను మీరిన వారికి మొదటి సారి వేయి రూపాయలు, తర్వాతనే రాలకు 2 వేల రూపాయలుజరిమానావిధించవచ్చు.

పుటల సంఖ్యను బట్టి పత్రికల ధరలను నిర్ణయించడంలో వివిధ పత్రికా నిర్వాహకులను సంప్రదిస్తారు. ఈనిర్ణయాలు అవసరమైనప్పుడు మార్చుకోడానికి కూడా అవకాశం ఉంది. ఈ వ్యవహారాలను నిర్వహించడానికి ఒక రిజిస్ట్రారును నియమిస్తారు. పత్రికా ప్రచురణ, దానివల్ల కలిగే ఆయవ్యయాలు మొదలైనవిషయాలన్నీ ఈయనకు తెలియజేయాలి. ఇందులో అసత్యమాచారం ఇచ్చిన వారికి 500 రూపాయల వరకు జరిమానా విధించవచ్చు. రిజిస్ట్రారు లిఖితపూర్వకంగా తెలియజేసే తప్ప, ఈచట్టంవల్ల శిక్షితులైన పత్రికా నిర్వాహకులను విచారించడానికి ఏ న్యాయస్థానానికీ అధికారం ఉండదు.

## మెరాకో సమాలోచన సభ

రాబట్, (మొరాకో) ఆగస్టు 1: మొరాకోలో ప్రాతినిధ్య పాలన వ్యవస్థా స్థాపనకు మొదటి మెట్టుగా "సమాలోచనసభ" ఒకదానిని సుల్తాన్ నియమించనున్నారని అధికార ప్రకటన వెలువడింది.

పరిపాలనా విషయాలలో ప్రభుత్వ నిరయాలను ఈ సభకు ఎప్పటికప్పుడు తెలియపరుస్తూ ఉంటారట.

## మదనపల్లెలో జీవసమాధి

### శ్రీ రామానందయోగి ప్రదర్శన

(స్వకీయ విలేఖరి)

మదనపల్లె, జూలై 31: శ్రీ రామానందయోగి 24 గంటలు జీవసమాధి చేశారు.

దక్షిణ అమెరికా దేశస్థుడు శ్రీ రికార్డో ఫ్రాంకో కోరికపై, శ్రీ రామానందయోగి ఈ జీవసమాధి ప్రదర్శన ఇచ్చారు.

పతంజలయోగశాస్త్రంలో అభిరుచి గలిగి, ఈ యోగవిద్యను తాను స్వయంగా అధ్యయనంచటమే గాక, భౌతికవాదంలో వట్టితిలలు పేస్తున్న అమెరికా మొదలైన పాశ్చాత్య దేశాలకు శ్రీ రామానందయోగిని తీసుకుపోయి, ప్రాచీన భారతీయ విజ్ఞాన ప్రసారంతో విశ్వగోళం నాలుగు చెరగుల ప్రవహింపజేసి విశ్వమానవాభ్యున్నతికి కృషిజేయ ఎలచిచట్లు శ్రీ రికార్డో ఫ్రాంకో సమాధి అయినపిదప జరిగిన గోష్ఠిలో అన్నారు.

శ్రీ రామానందయోగి పశ్చిమ గోదావరిజిల్లా అలంపురం గ్రామస్థుడు. పూర్వాశ్రమంలో శ్రీ కొలనువాడి సూర్యనారాయణ రాజు తన 17వ ఏటనే హీరూలయాలకు పోయి యేడు సంవత్సరాలు సంచారం చేసి, శంకరభగవానుని తన గురువుగా స్వీకరించి యోగశాస్త్రాభ్యాసం చేశారు. మరుగునవుండి సాధన చేసుకొనేవారు. శ్రీ పాదు సుబ్రహ్మణ్యంకు సంక్రమించిన క్షయవ్యాధిని, యోగిగారు యోగాభ్యాసంద్వారా నిర్మూలించారు. యోగిగారు లంబికాయోగములో సిద్ధిహస్తులు. గుండెకాయను ఆపుతారు. నాడులను స్వాధీనం చేసుకున్నారు. నెలదినములు భూ సమాధిలో ఉండగలరు. బొగ్గులుపులుసు వాయువులో సజీవులుగా ఉండగలరు. ఉదాన వాయువును స్వాధీనపరచుకొని, శివలింగ శంకరభగవానులుమాత్రమే చేయగల్గినట్లు చెప్పున్న పరకాయ ప్రవేశానికి సాధన చేస్తున్నారు.

28వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు యోగిగారు చేసిన జీవసమాధి ఏర్పాటు శ్రీ గోపాలవాయుడు చేశారు. వేలాది పురజనులు స్త్రీ పురుషులు సందర్శించారు. యోగిగారు సమాధిమండి బయటకురాగానే ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

యోగిగారు జీవసమాధి నుంచి బయటవచ్చిన అనంతరం జరిగిన సభకు శ్రీ పార్థసారథి అధ్యక్షతవహించారు. ఇటువంటి ప్రదర్శనలు త్వరలోనే లెంకసుగూడులోను, కలకత్తాలోను, బొంబాయిలోను, కొత్త ఢిల్లీలోను జరుపదలచినట్లు తెలియజేశారు.

శ్రీ సూతి రాధాకృష్ణయ్య మదనపల్లె పౌరులకు లభించిన ఈ అవకాశానికి పౌరుల తరుపున యోగిగారికి కృతజ్ఞతా తెల్పారు.

శ్రీ రామానందయోగి ఇలా చెప్పారు:-"నేను ప్రదర్శించి చూపినది జీవసమాధి. ఇది మన భారతీయ పాతంజల యోగశాస్త్రాను గుణంగా చేసిన సమాధి. పాశ్చాత్య నాగరికతతో సంకరమైపోయిన మన పైశ్చత్యం ఇటువంటి విషయాన్ని అర్థం చేసుకొనలేక దీనిని గారడీదర్శ అనడం కద్దు. ఆత్మదర్శనం చేసుకొనడానికి ఈ పతంజల యోగశాస్త్రం మార్గదర్శి. నెల దినములవరకు జీవసమాధి చేయగలను. నేను ఇప్పుడు ప్రదర్శించిన 24 గంటల జీవసమాధి ఉద్దేశ్యం వేరు. దక్షిణ అమెరికా దేశస్థుడొకరు కోరగా యీ సమాధి చేశాను. ప్రతిమానవుడు 6 ఏళ్లి ప్రాయంనుంచీ 60 ఏళ్ళవరకు యోగవిద్యను అభ్యసించవచ్చును. గృహస్థులు ఆసనాలు, రేచకపూరకాలు, మొదలైన ప్రాథమిక కర్మలు చేస్తే ఆరోగ్యవంతులై ఆనందదాయకమైన జీవితం గడపగలరు."

"ప్రాణాయామ మనగా ప్రాణాన్ని స్వాధీనం చేసుకొనటం. దీనివలన మానవులిలోగల శక్తులు మేల్కొని సృష్టి, స్థితి, లయ కారణాలు గ్రాహ్యమై, వాటిరూపాన్ని పొందగలడు. కావలే ఈశాస్త్రంలో కృషి చేసినవారు అనేకులున్నారు. కాని ఈ విశాల మానవ సమాజానికి దీనిని తెలియజెప్పి దీనివలన మానవుడు సత్ఫలితాలను పొందునట్లు చేయటానికి నేను కృషి చేయవలచాను."

"నా సాధనలో ముఖ్యమైన ఘట్టం గుండె ఆగడం—పవిత్రమైన భీష్మ ఏకాదశినాడు సాధు సుబ్రహ్మణ్యంగారి గాంధీ ఆశ్రమంలో చేశాను. పతంజలి యోగసూత్రాలలో తృతీయాధ్యాయంలో 89వ సూత్రంలో చెప్పినట్లు నాడీ స్వాధీనం పిదప పరకాయప్రవేశం యోగి చేయగలడన్న విషయంలో నేను సాధనచేస్తున్నాను."

శ్రీ పాదు సుబ్రహ్మణ్య ఇలా ప్రసంగించారు: "శ్రీ రామానందయోగి పతంజలి యోగశాస్త్రంలో బాగా సాధన చేశారు. వీరు తమ నాలుకను రెండుగా చీల్చుకొన్నారు. లంబికాయోగం దీనివలన చేసి, కుండలినీ శక్తిని మేల్కొలుపుతారు. వీరు చేసిన జీవసమాధి దూచిన మీరంతా వారి పలహారీమరకు యోగాభ్యాసం చేసి ఆరోగ్యవంతులు కావాలి. ప్రత్యేకంగా స్త్రీలు అనేక వ్యాధులకు లోనవుతారు. యోగిగారు చెప్పే రేచకపూరకాలు, ఆసనాలు, బస్త్రిక ప్రాణాయామం మొదలైన కర్మలు ఆచరించడం ఎంతో మంచిది. యువకులు, విద్యార్థులు శ్రీ యోగి

## పెన్సిలిన్ వల్ల పదిమంది మృతి

### సరుకులో దోషంలేదని మంత్రుల హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 1: పెనిసిలిన్ ఇంజక్షన్ల మూలంగా ఇప్పటికి అయిదు రాష్ట్రాలలో మొత్తం పదిమంది మృతి చెందినట్లు రాజ్యసభలో ప్రశ్నలకు జవాబు యిస్తూ ఉపమంత్రిణి శ్రీమతి చంద్రశేఖర్ తెలియచేశారు.

ఆ అయిదు రాష్ట్రాలూ ఉత్తర ప్రదేశ్, పంజాబు, మధ్యప్రదేశ్, న్యూభారత్, ఢిల్లీ.

అక్కడ అక్కడ కొందరు కొందరికి కొన్ని ఔషధాలు వికటించే లక్షణం (ఎలెర్జీ) ఉంటుందనీ, అంతేకాని పెనిసిలిన్‌లో దోషం పటకూడదనీ మంత్రి శ్రీమతి అమృతకౌర్ అన్నారు.

మనదేశంలో తయారయిన పెనిసిలిన్‌నే ఆస్పత్రులన్నీ ఉపయోగిస్తున్నాయి.

లైసెన్సియేట్ డాక్టర్లకు కూడా ప్రాతిస్వాం ఇవ్వడానికీ, వారి పేర్లను కూడా (దాదాపు 70,000) వైద్యుల జాబితాలలో చేర్చడానికీ, భారతీయ వైద్య పరిషత్ శాసనాన్ని సవరణచేసే ఒక బిల్లును రాజ్యసభలో శ్రీమతి అమృతకౌర్ ప్రతిపాదించారు.

వైద్య పరిషత్తులో ఎన్నిక ద్వారా సభ్యులయ్యే వారి సంఖ్య పెంచాలనీ, వైద్య పరిషత్తు విరాకరించినా కొందరి వైద్య పటాలను గుర్తించే అధికారం ప్రభుత్వం తీసుకోరాదనీ, శ్రీ ఆర్. పి. సింహా వాదించారు.

రైల్వే ప్రధాన కూర్చాలలో పడిపడం కోసం రెండు వేల హార్స్ పవర్ డీజిల్ ఇంజన్‌లు నూరింటిని కొనడానికి రైల్వే శాఖ ఏర్పాటు చేస్తున్నదని రాజ్యసభలో ప్రశ్నల సభలో మంత్రి తెలియచేశారు.

## శ్రీ హనుమంతయ్య సమస్య

### సభ్యుల సమావేశంలో తేల్చాలని ఆదేశం

మైసూరు, జూలై 31: మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య సమర్పించిన రాజీనామా విషయమై కాంగ్రెసు పార్లమెంటరీ సంఘం, తమ నిర్ణయాన్ని పంపించింది.

శ్రీ హనుమంతయ్య, శాసన సభా కాంగ్రెసు పక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసి, తమ రాజీనామాను పార్టీముందు ఉంచాలనీ, పార్టీ యీయన రాజీనామాను ఆమోదించే పక్షంలో కొత్త నాయకుని ఎన్నుకోవాలనీ, శ్రీ హనుమంతయ్యను కోరినట్లు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చెన్నయ్యకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

అధిష్ఠానవర్గం శ్రీ హనుమంతయ్యకు కూడా యిలాంటి లేఖను ఒకదాన్ని పంపింది.

ఈ సమావేశాన్ని సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయాలని కూడా అధిష్ఠానవర్గం శ్రీ హనుమంతయ్యను ఆదేశించిందని తెలుస్తున్నది.

## "ఐసెన్‌హోవర్ పంపితే వచ్చాను"

లండన్, ఆగస్టు 1: సూయజ్ సమస్యపై బ్రిటిష్ ప్రేంచి విదేశమంత్రులతో చర్చలకోసం అకస్మాత్తుగా బయలుదేరిన అమెరికా విదేశమంత్రి శ్రీ డలెస్ ఈపూట లండన్ చేరుకున్నారు.

లండన్‌లో విమానాశ్రయంలో దిగగానే, పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ ఈ సమస్య అత్యంత ప్రధానమైనదని భావించినందువల్లనే శ్రీ ఐసెన్‌హోవర్ వెళ్లమని చెప్పగా స్వయంగా వచ్చినట్లు శ్రీ డలెస్ చెప్పారు.

## శ్రీ జాషువాకు సన్మానం

### ఆకివీడులో ప్రశంస

ఆకివీడు, జూలై 29: కేంద్ర ఉపాధ్యాయసంఘం వారి కోత్సవం సందర్భంలో శ్రీ జాషువాను సన్మానించారు. శ్రీ పులవర్తి వెంకటసుబ్బారావు, అధ్యక్షతవహించారు. శ్రీ ఊడిపూడి రవణప రాజు, శ్రీ వి. వామనుదాసు స్వాగతప్రశంసలు సమర్పించారు.

శ్రీ మల్లారెడ్డి శేషగిరిరావు మాట్లాడుతూ జాషువాగారి కవితాశైలిని, ప్రత్యేకతను ప్రశంసించారు. శ్రీ శ్రీనివాసాచార్యులు, శ్రీ ఆలపటాటి సత్యనారాయణ, శ్రీ పాపాలు వెంకట్రాజు, మాట్లాడుతూ జాషువాగారి రచనల నుదహరించి ప్రశంసించారు. పెద్దకవులలో వారొకరన్నారు.

శ్రీ జాషువా తమ కృతిజ్ఞత వెలడిస్తూ తాము, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి, తిరుపతి వెంకటకవులవలె కావాలని అనుకునే వారిమని చెప్పారు. రాజకీయాలనుంచి ప్రజలదృష్టిని కొత్త కవిత్వంవైపు మళ్లించాలని కోరారు.

అధ్యక్షులు మాట్లాడినతరువాత శ్రీ రమణరాజు రాష్ట్రపూజలోని కొన్ని పద్యాలు చదివారు.

ఉపాధ్యాయసంఘం తిరుపున శ్రీ జాషువాకు రు. 116 లు శ్రీ పులవర్తి సుబ్బారావు సమర్పించారు. పోపలిస్టు పార్టీ తరుపున శ్రీ కర్రెడ్డి గజపతిరావు సూతివస్త్రాలు బహుకరించారు.

బొంబాయి, జూలై 31: ప్రభుత్వం, తమ వ్యాపార సంస్థద్వారా, విదేశీయ వ్యాపారాలను నిర్వహించటానికి జరిపిన నిర్ణయం మూలంగా దేశంలో జరిగే వర్తక, వాణిజ్యాలు తీవ్రంగా దెబ్బతింటాయని భారతీ వాణిజ్యమండలి ప్రకటించింది.

## రాజకీయ దుమారం నుంచి భావ ప్రపంచానికి యాత్ర

### భండార్కర్ పరిశోధనా సంస్థలో ప్రసంగిస్తూ సంస్కృత ప్రాముఖ్యంపై నెహ్రూ ప్రకటన

బొంబాయి, ఆగస్టు 1: "రాజకీయ దుమారం నుంచి బయటపడి భావ ప్రపంచంలోనికి వచ్చానని ఇక్కడకు బయలుదేరి వచ్చాను" అని భండార్కర్ ప్రాచ్య భాషా పరిశోధనా సంస్థ ప్రకటించిన శాంతి పర్వశతాబ్దపర్వాలను ఆవిష్కరిస్తూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అన్నారు.

సంస్కృతభాష భారతీయ సంస్కృతికి ప్రత్యక్ష నిదర్శనమనీ, ఎలాంటి రాజకీయ పరిణామాలు సంభవించినా, దేశాన్నంతటినీ ఒకత్రాటిపైన నడిపిందనీ కూడా ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ ఇలా ప్రసంగించారు: "ప్రస్తుతం రాజకీయాలలో పని చేసేవారికి తమపేరు పత్రికలలో కనుపించాలని తహతహలాడుతున్నారు. విరుచేసే ప్రతిపనికీ ఎంతో విశిష్టత ఉందని భావిస్తున్నారు. అనుదినం జరిగే సంఘటనలను అతిశయోక్తి చేసి చెప్పే అలవాటు ఒక్క భారతదేశంలో నేకాదు; ప్రపంచం అంతా ఉంది. ప్రతిరోజూ సంభవించే సంఘటనలు ముఖ్యమైనవే. కాని వాటికన్నా కొన్ని ముఖ్యమైనవి ఉంటాయి. ఇప్పుడు మనం సమావేశమైన కారణం అలాంటి ముఖ్యమైన విషయాల్లో ఒకటి. మహాభారతంపై పరిశోధనలు జరిపి ప్రచురించిన ఈ మూడు భాగాలూ ప్రాచీన భారతీయుల విజ్ఞానాన్ని వెల్లడిస్తాయి. రాజకీయ రంగంలో మామూలుగా కలిగే సంఘటనలకన్నా ఈ విషయం ఎంతో ముఖ్యమైనది."

"మన పూర్వ చక్రవర్తుల చరిత్రను, వారి పరిపాలన విధానాలను 'శాంతి పర్వం' గురుకు తెస్తుంది. రాజులూ, రాజ్యాలు నశించిపోయి యుండవచ్చు. కాని మహాభారతను వేదంగా భారతీయులకు కాలం ఉంటుంది. రాజకీయవాదుల పాత్రికన్నా, దేశంలోని పరిస్థితులపై మహాభారతానికి అత్యంత ప్రభావం ఉంటుంది."

"సంస్కృతిభావ భారతీయ విజ్ఞానానికి చిహ్నం. ఈ భావ ప్రాచీన భారతదేశ విశిష్టత మూర్తీభవించే; భారతీ చరిత్రలో వేలాది సంవత్సరాలుగా దీని ప్రభావం ఉంది. ఇది కాన మేధాశక్తిని అభివృద్ధిపరచి మర్యాదస్థులను చేసింది. ప్రపంచం, [illegible]లోని అన్ని శక్తులకన్నా ధీశక్తి శక్తి వంతమైనది. కొన్ని సమయాల్లో దర్యలు తీసుకోవలసి వస్తుంది. కాని దీనికన్నా ఆలోచన ముఖ్యమైంది. ధీశక్తిని ప్రేరేపించి, విజ్ఞానాన్ని కలిగించినప్పుడే ఒక భావ వికసితి. సంస్కృతిభావ భారతీ సంస్కృతికి బలమైన ప్రత్యేక నిదర్శనం. రాజకీయంగా భారతదేశం విభాగాలుకావచ్చు. కాని సంస్కృతిం దేశాన్ని ఏకత్రాటిపై నడిపింది. ప్రపంచంలోని విజ్ఞాన వేత్తలంతా సంస్కృతభాషకు జోహార్లు అర్పించారు. ఇది వాడుకభాష కాకపోవచ్చు. కాని బుద్ధుని కాలంనుంచీ శక్తివంతమైన, అతిముఖ్యమైన భాషగా ఇది రాణించింది. దీనివల్ల మనం తగినలాభాలను పొందలేకపోవచ్చు. కాని ఇది భారతదేశంలో అంతర్భాగం. భవిష్యత్తులోకూడ ఇలాగే ఉంటుందని నా నమ్మకం. పూర్వంలాగే పరంలో కూడా సంస్కృతభావ అత్యున్నతి స్థానాన్ని అలంకరిస్తుందనే నా విశ్వాసం."

"ఈ సంస్థలో విద్యార్థులు ఎంతో కష్టించి పనిచేశారు. వారు ధనాపేక్షతో కాక తమ విజ్ఞానాన్ని ఇతరులకు కూడా బోధించాలనే దృష్టితో కృషి చేశారు. అందువల్ల సంస్థకు అర్థికలోటు రాదని కూడా వారు హామీఇచ్చారు."

ఈ భారతి సంపుట సంచాలకుడు శ్రీ యస్. కె. బెల్వాల్కర్ యిలా అన్నారు. "భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి శాంతిపర్వం కృషి ప్రారంభమైంది. ఎంతో భారమైన ఈ పుస్తకాన్ని అచ్చువేయించడానికి తగిన ఆర్థిక చేస్తానని శ్రీ నెహ్రూ హామీ యిచ్చారు. భారతి ప్రభుత్వం ప్రచురణ ఖర్చులకుగాను 1952 వ సంవత్సరం ఆళ్ళగడ్డకు ఒకలక్షా ఎనిమిదివేల రూపాయలు ఇచ్చింది. బొంబాయి, బీహార్, మైసూరు, హైదరాబాదు, మద్రాసు, కాశ్మీరు ప్రభుత్వాలు, బొంబాయి, కలకత్తా, తిరువాన్కూర్-కొచిన్, పూనా విశ్వవిద్యాలయాలు కూడ ఆర్థిక సహాయం చేశాయి. నేపాల్ మహారాజు కొంత డబ్బు ఈయడంతోపాటు ఆయన వద్ద ఉన్న 'మెథిలి' అన్న వ్రాత ప్రతిని కూడా ఇచ్చారు."

ఈ సంస్థను 1917 లో నెలకొల్పారనీ, దీనికి శంకుస్థాపన చేసిన శ్రీ భండార్కర్ కృతులను, జీవిత చరిత్రనూ ముద్రించాలని దీని లక్ష్యమనీ ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ మెహతాబ్ అన్నారు.

### శ్రీ తిలక్‌కు జోహార్లు

ఈ రోజు సాయంకాలం జరిగిన బహిరంగ సభలో "భారత విప్లవోద్యమపితా" అయిన లోకమాన్యునకు ప్రధాని జోహార్లు అర్పించారు. శ్రీ తిలక్ శత వార్షిక జయంతి ఉత్సవాల సందర్భంలో ఈ సమావేశం ఏర్పాటు అయింది.

ఇక్కడ శ్రీ నెహ్రూ రెండు రోజులుంటారు. పూనా విశ్వవిద్యాలయ రజతయుగిక శాస్త్రపరిశోధనకు కొత్తగా నిర్మించిన భవనాన్ని ప్రారంభిస్తారు.

ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమాలలో ప్రదర్శనలను చేయవద్దని సంయుక్త మహారాష్ట్ర సమితి విజ్ఞప్తి చేసింది. అయితే, సరిగా ప్రధానమంత్రి బహిరంగసభలో పాల్గొనే సమయంలోనే ఈ సమితి ఒక పెద్ద సమావేశం ఏర్పాటుచేస్తోంది. ప్రధాని ఉపన్యాసం ఇచ్చేసభకు హాజరుకావద్దనీ, తాము ఏర్పాటుచేసే సభలోనే పాల్గొనామనీ కూడా సమితి ప్రకటించింది. ఈ సమావేశంలో హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ ఛటర్జీ, కార్యదర్శి దేశపాండే, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గోపాలక్ మాట్లాడుతారు.

### రాష్ట్ర పరిషత్ కార్యదర్శి అరెస్టు

బొంబాయినుంచి ఈ ఉదయం ఇక్కడకు వచ్చిన అఖిలభారత హిందూరాష్ట్ర పరిషత్తు కార్యదర్శి శ్రీ యల్. జి. ధాలేను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సాయంకాలం ప్రధాని ప్రసంగించే బహిరంగసభలో ప్రదర్శనలు చేస్తానని ఆయన ప్రకటించారు భద్రత చర్యగా మరో 14 మందిని కూడా అరెస్టుచేశారు.

బొంబాయి నగరాన్ని మహారాష్ట్రలో చేర్చవందుకు నిరసనగా పూనా విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల ప్రదర్శనను ఏర్పాటుచేసిన ఇద్దరు విద్యార్థి నాయకులనుకూడా నిర్బంధించారు. ఈ విశ్వవిద్యాలయ గ్రంథాలయ భవనానికి ప్రధాని నేటి మధ్యాహ్నము శంకుస్థాపన చేస్తారు. ఇంగుకు నిరసనగా విద్యార్థుల ప్రదర్శనను ఏర్పాటుచేశారు.

### 678 మంది సమితి సేవకుల అరెస్టు

పట్టణంలోని ఐదు ప్రాంతాలలో సత్యాగ్రహం ప్రారంభించిన 678 మంది సంయుక్త మహారాష్ట్ర సమితి సేవకులను అరెస్టుచేశారు. ఈ ఉదయం నుంచీ కొద్దిగా వాహనరుగుస్నాన్నా, బొంబాయి, పైపాని, బెల్గాం, కొల్హాపూర్ లను మహారాష్ట్రలో చేర్చాలని నినాదాలుచేస్తూ వీధులలో ఊరేగింపు జరిగింది.

## ఏలూరు కాంగ్రెసు బలహీనత

### కార్యకర్తల అభిప్రాయాలు

ఏలూరు, జూలై 30: పురపాలక సంఘ ఎన్నికలలో కాంగ్రెసుకు సంభవించిన ఓటమిని గురించి, సమీక్షచేసి కర్తవ్యం ఆలోచించే నిమిత్తం పట్టణం కాంగ్రెసు కార్యకర్తల సమావేశం నిన్నవారం శ్రీ దుగ్గిరాల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. సుమారు 800 మంది కార్యకర్తలు హాజరై, గత ఎన్నికల పరిస్థితులను సాకల్యంగా చర్చించారు.

ఎన్నికలలోనూ, ఎన్నికల అనంతరమూ, పట్టణ కాంగ్రెసు సంఘం సమర్థంగా పనిచేయలేదనీ, కాంగ్రెసు వర్గాలలో ఐకమత్యమును సాధించలేకపోయిందనీ, అందువలనే ఓటమి చే

# శ్రీ కన్వార్ సెన్
## [కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్ అధ్యక్షులు]

అనాదికాలంనుంచి నదుల కష్టనష్టాలు వరదలు వచ్చి దేశానికి అపారమైన నష్టం కలుగుతూనే ఉంది. మానవుడు స్వప్రయత్నంగా హలం పట్టి పొలంలో కాటాదున్నడానికి తీర్మానించుకున్నాటికి ముందు నుండీ, నదులు ఒండ్రుమట్టితో నిండిన సారవంతమైన మైదానాలను నిర్మించడం ప్రారంభించాయి. వరదలకు మూడు ముఖ్యకారణాలు ఉన్నాయి; అరణాచల ప్రాంతంలో కొన్నికోజల తిరుబడి కుంధృష్టి కురవడం; రెండు రాళ్లు, రప్పలతో, కొమ్మలతో, ఆకులతో నదీగర్భం పూడిపోవడం; మూడు: రైలు వంతెనలు, రోడ్డు వంతెనలు మొదలైనవాటివల్ల నదీమార్గంలో జలప్రవాహానికి కొంత ఆటంకం మేర్పడడం.

ఆదిలో భారతదేశంలోనూ, ఇతర దేశాలలోనూ కూడా వరదనివారణకు కట్టుదిట్టమైన ప్రయత్నాలు ఏవీ జరగలేదు. జనాభా పెరుగుతూ వచ్చినకొద్దీ, మైదానాలలోనే కాక వరద ప్రాంతాలలో కూడా జనావాసాలు లేవడం, వరదలు వచ్చినప్పుడు విపరీతమైన నష్టం కలగడం జరుగుతూ వచ్చింది. ఎంతో డబ్బుఉండి, కట్టుదిట్టమైన పద్ధతిలో పని పూర్తిచేసే గాని వరదలను అరికట్టడం సాధ్యంగాదు. దేశంలో ప్రజలకు ప్రాతినిధ్యం వహించగల ప్రజాస్వామ్య ప్రభుత్వం నెలకొనకపోవడం వల్ల, ఇదివరలో ప్రజల మొరలు అధికారుల నెవి జోరలేదు. ఎప్పటికప్పుడు ఏవో దయాధర్మాలతో, కాస్కాలిక ఉపశమన చర్యలతో వరదబాధితులు సర్దుకుంటూ వచ్చారు. ప్రత్యేక కమిటీలు సలహాదారులు చేసిన సిఫార్సులూ, రూపొందించిన పథకాలూ, మామూలు ఆర్థిక ప్రమాణాల దృష్ట్యా ఆదరణకు పాత్రమైనవిగా కన్పించకపోవడంతో వాటికి తిలోదకాలు వదలడం జరిగింది. అందువల్ల అసలు సమస్య ఏమాత్రం పరిష్కారం కాకుండా, ఉన్నచోటే ఉండిపోయింది.

### బృహత్సమస్య

అస్సాం, పశ్చిమ బెంగాలు, బీహారు, ఉత్తరప్రదేశ్ లో ఏటేటా వరదలవల్ల, ఎంతో ప్రాంతం నీటి ముంపూ, భూమికోతకూ గురి అవుతున్నది. ఘాగ్రా తిస్తా నదుల వరదలవల్ల ఉత్తరప్రదేశ్ లో తూర్పుభాగం బాగా దెబ్బతింటోంది. ముఖ్యంగా బుర్రీ గండక్, బాగ్మతి, కమ్లాలు పొంగడంవల్ల ఉత్తర బీహారు ప్రాంతం యావత్తూ సముద్రంలాగా తయారు అవుతోంది. ఇక కోసీ ఉంటే, దానికి సంబంధించిన సమస్యలు వేరు; ఇది బీహారు మధ్య ప్రాంతానికి ఎగలేని విషాదం కలిస్తోంది. పంజాబు, పెప్సూ, జమ్ము, కాశ్మీర్, ఆంధ్ర, ఇస్సాలలో కూడా వరదల ప్రమాదం తీవ్రంగానే ఉంది. పెప్సూ నాభి కపుర్తలా జిల్లాలో బియాస్ ప్రళయతాండవం చేసింది. జమ్ము కాశ్మీర్ లో జీలం అప్పుడప్పుడు పొంగి వరదలు తొక్కుతూ, లోయంతా ముంచెత్తుతుంది. శ్రీనగర్ నుండా వెళ్లే జీలం కాలవలో వరదనీరంతా పట్టదు. అందువల్ల కాలవ తరుచూ పొంగుతూ ఉంటుంది.

ఇక ఆంధ్ర రాష్ట్రంలో గోదావరీ, కృష్ణా నదులు అప్పుడప్పుడు పొంగి పంటపొలాలను నాశనం చేస్తూ ఉంటాయి. ఆఖరికి పెన్నా కూడా అణిగిమణిగి ఉండదు. తుంగభద్ర కనుమలలోని కోస్తా నదులు కూడా కొంత కష్టనష్టాలు కలిగిస్తూ ఉంటాయి. ఒరిస్సాలో మహానది, బ్రహ్మణీ, వైతరణి ముఖ్యనదులు. వాటిలో వరదలు వచ్చినప్పుడు, చాలా నష్టం జాటిల్లుతూ ఉంటుంది. వరదవల్ల ఉత్తరప్రదేశ్, బీహారు, ఒరిస్సా, పంజాబు, పెప్సూలకు తరుచుగా కలిగే విషాదానికి, 1954, 1955 సంవత్సరాలలో కలిగిన నష్టమే దీనికి తార్కాణం, ఆంధ్ర రాష్ట్రంలో కూడా కొద్దిగా నష్టంకలిగింది. ఈ వరదలవల్ల మొత్తం 35,000 చదరపుమైళ్ల ప్రాంతం జలమయమైపోయి, 2 కోట్ల 50 లక్షల ప్రజానీకం దురవస్థలపాలయారు. 75 లక్షల ఎకరాల పంటపొలాలు నాశనమైపోయినట్లు, 77,000 పశువులు వరదలలో కొట్టుకుపోయినట్లు, అసంపూర్తిగా చేరిన వివరాలవల్ల తేలుతోంది. 300 మంది మనుష్యులకు ప్రాణనష్టం కూడా సంభవించింది. పబ్లిక్ ఆస్తులకూ, ప్రైవేటు ఆస్తులకూ అపారనష్టం కలిగింది. 1955 వ సంవత్సరపు వరదలవల్ల దేశానికి మొత్తం 150 కోట్ల రూ. నష్టంకల్గిందని అంచనా.

వరదలను అరికట్టడానికి శాస్త్రీయంగా సమన్వితి పద్ధతిలో కృషి చేయవలసి ఉంటుందని 1954 వ సంవత్సరపు అనుభవంలో స్పష్టమైంది. అయితే, రాష్ట్రాల విధులలో కొంతవరకు జోక్యం పుచ్చుకోవడానికి విలవుతుంది. ఏమైనా, జాతీయ ప్రణాళికల విషయంలో ఇవి కేంద్రప్రభుత్వ బాధ్యతలనీ, ఇవి రాష్ట్రప్రభుత్వాల బాధ్యతలనీ వేరుపరచి ఎవరికివారుగా వ్యవహరించడం పడదు. ఉన్న సమాజ సంపదలనూ, ఆదాయాలనూ వినియోగించుకొని జాతీయాభివృద్ధికి ఏవిధంగా వాటిని వినియోగించుకోవాలో ప్రణాళిక తయారుచేసి, ఆ ప్రణాళికను అమలు జరిపించడంలో రాష్ట్రాలు కేంద్రం ఆధ్యక్షత్వం సన్నిహితంగా సహకరించుకోవలసి ఉంటుంది. రాష్ట్రాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించేటట్టు చూడడానికి కేంద్రం తగు వ్యవస్థను రూపొందించడం అవసరమౌతుంది. అంతర్రాష్ట్రీయ నదులను ఆదుపులోకి తేవడం అనేది యావద్దేశానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలలో ఒకటి. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి పథకాలను రూపొందించడం అవసరం. ప్రాంతీయవిభేదాలు సంకుచిత స్వార్థాలు దేశశ్రేయస్సుకు అడ్డురాకుండా చూడడం ప్రభుత్వ విధి.

### వ్యవస్థ

ఇంతవరకు చెప్పినదానినిబట్టి వరద నివారణ సమస్యా పరిష్కారం చాలా వరకు పటిష్టమైన వ్యవస్థను రూపొందించడంమీదనూ కార్యక్రమాల సమన్వయంమీదనూ ఆధారపడి ఉంటుందని తేలుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రప్రభుత్వం నీటి వనరులు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి అధ్యక్షతన కేంద్ర వరదనివారణ బోర్డు ఒకటి ఏర్పాటు చేసింది. రాష్ట్రాలు ప్రతిపాదించే పథకాలను పరిశీలించి, మనకు లభ్యమయే ఆర్థిక సాంకేతిక సౌకర్యాలను బట్టి ఒక సమగ్రమయిన వరద నివారణ పథకాన్ని రూపొందించడం ఈ బోర్డు కర్తవ్యం. కార్యక్రమాలను సంతృప్తికరంగా అమలు జరిపే నిమిత్తం రాష్ట్ర వరద నివారణ బోర్డులను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమైంది. రాష్ట్ర పథకాలను సాంకేతిక దృష్టితో పరిశీలించడానికీ, రాష్ట్ర వరదనివారణ బోర్డులకు తోడ్పడడానికీ, ప్రతి రాష్ట్రంలో సాంకేతిక సలహాసంఘాలు నెలకొల్పబడ్డాయి. అంతర్రాష్ట్రీయ నదులకు సంబంధించిన సమస్యలను విచారించడానికి, గంగా కమీషను, బ్రహ్మపుత్ర కమీషను, పశ్చిమోత్తర కమీషను, సువ్యభారతి నదుల కమీషను అని నాలుగు కమీషనులు నెలకొల్పారు. సర్వేలు దర్యాప్తులూ సాగించడానికీమ, వరద నివారణ పథకాల నిర్వహణకీమ, వివిధరాష్ట్రాలలో తగు సాంకేతిక వ్యవసలు ఏర్పడినవి. వరద నివారణ కార్యక్రమాలను సమన్వయపరచి, ఒక సమగ్ర సమన్వితి పథకాన్ని రచించడంలో తోడ్పడేనిమిత్తం సమర్థమైన ఒక కేంద్ర సాంకేతిక వ్యవస్థను నెలకొల్పారు. దర్యాప్తులు జరపడంలోనూ సమాచారాలు తయారు చేయడంలోనూ రాష్ట్రాలకు తోడ్పడ్డడంకోసం కేంద్ర జలవిద్యుత్తు కమీషనులో ఒక వరదల విభాగం ఏర్పాటుచేశారు. వరదల నివారణ పథకాల రచనాసందర్భంలో సర్వేశాఖ, వాతావరణశాస్త్రశాఖ, భూగర్భ సర్వేశాఖ ఇత్యాది కేంద్ర ప్రభుత్వం తాలూకు విభాగాలూ ప్రత్యేకించి చేయదగిన సహాయమేదైనా ఉంటే, దాన్ని స్వీకరిస్తున్నాయి. దేశంలో ఉన్న నదీ పరిశోధనశాలయాల సహాయాన్ని సంపూర్ణంగా వినియోగించుకోడం జరుగుతున్నది. అవసరమైనప్పుడు విదేశనిపుణుల సలహా సహాయాలను స్వీకరిస్తున్నారు. ఇరుగు పొరుగున ఉన్న హిమాలయప్రాంత దేశాల సహకారంతో ఆ ప్రాంతంలో దర్యాప్తులు సర్వేలు సాగుతున్నాయి.

### ప్రణాళిక

వరద నివారణ కార్యక్రమంలోని పథకాలను మూడు తరగతులుగా విభజించారు. మొదటి తరగతి పథకాలు తక్షణమే నిర్వహించవలసినవి; రెండవ తరగతి పథకాలు స్వల్పకాలికమైనవి; మూడవ తరగతి పథకాలు దీర్ఘకాలికమైనవి. పథకాల నిర్వహణ నిమిత్తం రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం ఏవిధంగా ఆర్థిక సహాయం చేయాలో మూలంగా అంతా చేస్తోంది. మధ్య భారతనదులు, దక్షిణనదుల మండలం, ఈ మండలంలోని నదుల లక్షణాలను పరిశీలించడం, నదుల చిత్రపటాలు తయారు చేయడం మొదలైన పనులుచేస్తోంది. అత్యవసరంగా నిర్మించవలసిన ప్రాజెక్టులకు సంబంధించి సర్వేలు సాగించడంతోపాటు వివిధ రాష్ట్రాలలో వర్షపాతం, నదులలో జలప్రవాహం మొదలైన అంశాలను గురించిన వివరాల సేకరణ జరుగుతుంది. అస్సాం, బీహారు, ఉత్తరప్రదేశాలలో వరద నివారణ పథకాలకు సంబంధించిన సర్వేలు చురుకుగా సాగుతున్నాయి. పశ్చిమ బెంగాలులో దీప్తా, రంజత్ నదుల ఆరగాణుల సర్వేలు పూర్తి అయాయి. ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న సంవత్సరంలో నిర్మించవలసిన ప్రాజెక్టులకు సంబంధించిన సర్వేలు దర్యాప్తులు పూర్తి అయాయి. ఈ కార్యక్రమాలు జమ్మూ రాష్ట్రాలలోను ఇకముందు మరింత త్వరితంగా సాగుతాయి.

(ప్రకటన)

శ్రీ లింగం రాధాకృష్ణ: ముద్రాసు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి. ఇటీవల ఆస్ట్రేలియా జాతీయవిద్యార్థి సమాఖ్య ఆహ్వానంపై మెల్బోర్నలో మెకానికల్ ఇంజనీరింగ్ లో ప్రత్యక్షానుభవం సంపాదించడానికి వెళ్ళివచ్చారు.

దీర్ఘకాలికఋణాలరూపంగా మంజూరు చేయబడుతుంది. ఋణానికి మొదటి రెండేళ్లు వడ్డీ ఉండదు. అత్యవసర పథకాలను ఏ విధంగా పరిశీలించాలో, మామూలు పథకాలను ఏ విధంగా పరిశీలించాలో, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల బాధ్యత లేమిటో నిర్ణయించారు. ఇలా కేంద్రంలోను రాష్ట్రాలలోను తగిన వ్యవస్థను రూపొందించిన వెంటనే, వివరాల సేకరణ, అత్యవసర పథకాల రచన, వాటి నిర్వహణ ప్రారంభమవుతుంది. కాగా, ఈ అత్యవసర పథకాల నిర్వహణకు 1954-55 లో ఒక ఋణపులో మాత్రమే పని చేయడానికి వీలైంది. అతి కష్టమైన పరిస్థితులలో నిర్మాణం సాగించవలసి వచ్చింది. సిబ్బంది కొరతి, వరదలు, రవాణా ఇబ్బందులు, కూలీల కొరతి వీటన్నిటి మూలంగా పనికి తీవ్రమైన ఆటంకం కలిగింది. అయినా, ఈ కష్టాలన్నిటినీ ఎదుర్కొని ఆ ఏడు సాధించిన విజయానికి భారతజాతి యావత్తూ గర్వించవచ్చు.

### సర్వేలు, దర్యాప్తులు

నదుల ఆరగాణులను సర్వేచేసి, నిర్దిష్టంగా పటాలు తయారు చేయడం అనేది వరద నివారణ కార్యక్రమంలో ముఖ్యమైన భాగం. ఏ రాష్ట్ర ప్రభుత్వమూకూడా ఈ విషయమై ఇదివరకు చెప్పుకోతగ్గంత కృషి చేయలేదు. పని త్వరితంగా పూర్తి చెయ్యడంకోసం విమానాలద్వారా ఫొటోలుతీసి పటాలు తయారు చేయడం అనే అధునిక పద్ధతి అవలంబించబడింది. ఈ పని సర్వే ఆఫ్ ఇండియా శాఖ పర్యవేక్షణకింద "ఏరిసర్వే" కంపెనీ నిర్వహిస్తోంది. విమానాల ద్వారా ఆధునిక పరికరాలతో ఆ ఫొటోలు తీయడం ఒక ప్రత్యేక నైపుణ్యంతో కూడిన పని నేలమీద వున్న వస్తువులయొక్క, పరిమాణం మొదలైనవన్నీ ఈ ఫొటోల ద్వారా చక్కగా తెలుసుకోవచ్చును. ఏయే నదీమార్గాలు వరదల తీవ్రత ఎలా ఎలా మారింది వీటిని బట్టి గ్రహించవచ్చును. ఈ విధంగా సేకరించిన వివరాలను పుర స్కరించుకొని, ఇంజనీరు వరద నివారణకు తగిన పథకాలను తయారు చేస్తారు. 1955 జూన్ వరకు, ఉన్న స్వల్ప వ్యవధిలోనే మొత్తం 83000 చదరపు మైళ్ళ ప్రాంతం తాలూకు ఫొటోలు యీ విధంగా తయారు అయినవి. ఈ పని ఈ ఏడు కూడా కొనసాగుతోంది. పాత కాలపు పద్ధతుల ప్రకారం అయితే, ఈ పనిచేయడానికి అనేకఏళ్లు పట్టి ఉండేది. కేంద్ర జల విద్యుత్తు కమీషన్ వరద విభాగం వారు ఈ రకమైన పరిశీలనలు సాగించడానికి వాలు మండలాలను ఏర్పాటు చేశారు. అవి అస్సాం మండలం, గంగా మండలం, సామాన్య పరిశీలన మండలం, మధ్య భారతి మండలం, దక్షిణనదుల మండలం, విభజన నీకరణకు అనువైన వ్యవస్థ ఏపీ రాష్ట్రాలలో లేదో ఆ రాష్ట్రాలకు అన్నిటికీ ఈ మండలాలతో తోడ్పడతాయి. అస్సాంలోఉన్న వర్షములకంట మొత్తం సుమారు 2000 మైళ్ల పొడవున, ఈ విధంగా సర్వేలు జరపబడుతున్నాయి. మణిపూర్, త్రిపురాలలో కూడా ఇలాంటి సర్వేలు నిర్వహిస్తున్నారు. వీటితోపాటు అనేక అనకట్టల నిర్మాణానికి సంబంధించిన దర్యాప్తులు కూడా జరుగుతున్నాయి. గంగా మండలం ముఖ్యంగా ఆరగాణులలో అనుసంధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సామాన్య పరిశీలనామండలం వివిధ రాష్ట్రాలకు దర్యాప్తుల విషయంలోనూ, ప్రణాళికారచన విషయంలోను కావలసిన సాంకేతిక సహాయం అంతా చేస్తోంది. మధ్య భారతనదులు, దక్షిణనదుల మండలం, ఈ మండలంలోని నదుల లక్షణాలను పరిశీలించడం, నదుల చిత్రపటాలు తయారు చేయడం మొదలైన పనులుచేస్తోంది. అత్యవసరంగా నిర్మించవలసిన ప్రాజెక్టులకు సంబంధించి సర్వేలు సాగించడంతోపాటు వివిధ రాష్ట్రాలలో వర్షపాతం, నదులలో జలప్రవాహం మొదలైన అంశాలను గురించిన వివరాల సేకరణ జరుగుతుంది. అస్సాం, బీహారు, ఉత్తర ప్రదేశాలలో వరద నివారణ పథకాలకు సంబంధించిన సర్వేలు చురుకుగా సాగుతున్నాయి. పశ్చిమ బెంగాలులో దీప్తా, రంజత్ నదుల ఆరగాణుల సర్వేలు పూర్తి అయాయి. ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న సంవత్సరంలో నిర్మించవలసిన ప్రాజెక్టులకు సంబంధించిన సర్వేలు దర్యాప్తులు పూర్తి అయాయి. ఈ కార్యక్రమాలు జమ్మూ రాష్ట్రాలలోను ఇకముందు మరింత త్వరితంగా సాగుతాయి.


విరేచనము క్రమంగా లేనప్పుడు

లాక్సిల్

వాడండి

చాకలేట్ మాదిరి చక్కగా, రుచిగా ఉండు లేదీ ఔషధము

బెంగాల్ కెమికల్

కలకత్తా:బొంబాయి:కాన్పూర్

నుగాను స్టేట్సు డిస్ట్రిబ్యూటర్లు: M/S. ఆర్. ఎల్. గాంధీ & కో; 19, బందర్ వీధి, నుగాను.

ఆంధ్ర స్టేట్సు డిస్ట్రిబ్యూటర్లు: M/S. సత్యనారాయణ ఫార్మసీ, సుమ్మరివీధి, విజయవాడ-1, & విజయనగరం.

భారతదేశంలో అనేక రకాల పొగాకులు ఉత్పత్తి అవుతున్నవి. వీటిని పెంచడానికి రక్షించడానికి అనేక విధాలుగా పరిశోధనలు సాగుతున్నాయి. ఒక పరిశోధకుడు, 'ఒబోబాక్స్' అనే దుష్ట క్రిమి ఎలా పుట్టుతుందో పరిశీలిస్తున్నాడు.

# పొగాకు పరిశోధనలో రాజమండ్రి సంస్థ కృషి

భారతదేశం 32 దేశాలకు పొగాకు ఎగుమతి చేస్తూ, సాలీనా 12 కోట్ల రూపాయల విలువైన విదేశీ మారకాన్ని ఆర్జిస్తోంది. 1954-55 వ సంవత్సర కాలంలో 31 కోట్ల 40 లక్షల రూపాయల మొత్తం ఎగుమతులు కాలద్వారా వసూలు చేశారు.

16 వ శతాబ్దాంతంలోనే భారతదేశంలో మొదటిసారిగా పొగాకుపంట వచ్చింది. ఇప్పుడు దేశంలో ఈ పంట 8 లక్షల 60 వేల ఎకరాల విస్తీర్ణానికి వ్యాపించింది. ప్రపంచంలో పొగాకు ఉత్పత్తిలో అమెరికా చైనాలు మొదటి రెండు స్థానాలూ పొందగా, భారతదేశానికి తృతీయ స్థానం లభించింది. భారతదేశం సాలీనా 55 కోట్ల 55 లక్షల పౌనుల పొగాకును ఉత్పత్తి చేస్తోంది. పొగాకు ఉత్పత్తి, విక్రయ వ్యవహారాలకు సంబంధించిన సర్వసమస్యలను పరిశీలించి, పరిష్కరించడానికి కేంద్రం ఆహార, వ్యవసాయ మంత్రిత్వ 1945 లో భారత కేంద్ర పొగాకు సంఘాన్ని నెలకొల్పింది. కేంద్రప్రభుత్వ వ్యవసాయోత్పత్తుల క్రయ విక్రయ సంస్థ పొగాకు ఎగుమతుల వాణ్యాన్ని పరిశీలిస్తుంది.

### పరిశోధనా సంస్థ

పొగాకు రైతు విత్తు వేసినది మొదలుకొని పండేవరకూ అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. పొగాకు పంటకు సంబంధించిన వివిధ సమస్యలను గురించి పరిశోధనలు జరిపి, పరిష్కార మార్గాలను సూచించేందుకై కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థను ప్రభుత్వం స్థాపించింది. దీన్ని ఆంధ్రదేశంలో రాజమండ్రికి సాలుకు మైళ్ళ దూరానున్న కాలేరు వద్ద 72 ఎకరాల కేంద్రంలో నెలకొల్పారు. పంట తెగుళ్లను నివారించడానికి చీడపురుగులను నిర్మూలించడానికీ యీ సంస్థ పరిశోధనలు జరిపి రైతులకు సూచనలు చేస్తుంది.

### జూసార పరిశోధన

ప్రస్తుతం ఈ సంస్థ పొగాకు పండించే చోటల భూసారాన్ని గురించి పరిశోధనలు జరుపుతోంది. పంట నాణ్యతపై భూసారానికి ఉండే ప్రభావాన్ని గురించికూడా ఈ సంస్థ సమాచారం సేకరిస్తోంది. భూమిలో ఉండే లవణ పదార్థాలవలన పొగాకు నాణ్యం చెడిపోతుంది. అందువల్ల సరిగా కాలదు కూడాను. లవణ పదార్థాలు ఎక్కువగా గల భూములను నిర్మూలించి రైతులకు హెచ్చరికలు చేసేందుకుగాను ప్రస్తుతం ఒక సర్వే నిర్వహించబడుతోంది. కర్షకుల అధ్యర్థనపై కూడా, వారు పది రూపాయలు పంపితే, ఆ యా భూములు పరీక్షచేసి ఫలితాలు చెబుతారు.

వర్జీనియా పొగాకు పంటనుబట్టి ఇందుకు అనువైనవి. అందు చేత చేస్తే పొగాకు రంగు ముదురు ఆకుపచ్చగా మారి నాణ్యం తగ్గడం, పరుగు చేయడం కష్టం కావడం వల్ల రైతులు వర్జీనియా పొగాకు పండించ సాహసించడం లేదు. అయితే, డికోబరు నెలకు ముందే వర్జీనియా పొగాకును నాటుచేస్తే ఈ ప్రమాదం సంభవించదనీ, పైగా పంటకూడా హెచ్చుతుందనీ ఈ సంస్థలో జరిగిన పరిశోధనలు నిరూపిస్తున్నాయి.

### ఎరువులు

రైతులు చాలాకాలం నుంచి పొగాకు భూములకు పాటాషు, భాస్వరం, నత్రజని కలిపిన మిశ్రమ ఎరువులను వాడుతూ వచ్చారు. అయితే భూసారం ఎక్కువగా గల ఈ భూములలో ఈ ఎరువులు పొగాకు పంట వృద్ధికి దోహదం చేయవని ఈ సంస్థలో జరిగిన పరిశోధనల వల్ల తేలింది. పైగా ఎకరానికి 20 పౌనుల చొప్పున నత్రజని ఎరువులను వాడాలని కూడా సిఫార్సు చేసింది. చిలియన్ నైట్రేటు, అమోనియం సల్ఫేటు, నైట్రేటు, యూరియా మొదలయిన ఎరువుల వల్ల పొగాకు పంటకు చేకూరగల లాభాలను గురించి ఈ సంస్థ ఇంకా పరిశోధనలు సాగిస్తుంది.

### అల్పతాపక్రమం

పొగాకు విత్తులు అల్పతాపక్రమంలోనే మొలకలెత్తుతాయి. అయితే, అధికతాపక్రమ ప్రాంతాలలోనే నేడు విశేషంగా పొగాకు వేస్తున్నారు. రాత్రివేళల తాపక్రమం తగ్గడంవల్ల కొన్ని సందర్భాలలో ఆ విత్తులు పరిగా మొలకలు వేసినా, అనేక సందర్భాలలో అవి సరిగా మొలకలెత్తడం లేదు. రాజమండ్రిలోని కేంద్ర పరిశోధనా సంస్థ ఇందుకు ఒక పరిష్కారమార్గాన్ని సూచించింది. విత్తనాలను తడిపి, 80.75 ఫారన్‌హీట్ డిగ్రీల తాపక్రమంలో నాలుగు నుంచి ఎనిమిది రోజుల వరకూ ఉంచి, ఆపైన వాటిని నాటినట్లయితే, అవి సక్రమంగా మొలకలెత్తగలవని సంస్థ సూచించింది.

విత్తు నాటినది మొదలుకొని పొగాకు పంట అనేక తెగుళ్లకు లోనవుతుంది. వీటిలో బూజు తెగులు ఒకటి. "డైథేన్" అనే రసాయనిక పదార్థాన్ని వాటి యీ తెగులును రూపుమాపవచ్చునని మొలకకూ మొలకకూ మధ్య గంధకపొడిని దట్టివట్టయితే ఇదేజాతికి చెందిన 'యూనా' తెగులు రూపుమాయగలదని కూడా సంస్థ సూచించింది.

గుంటూరు, రాజమండ్రి ప్రాంతాలలో భూమి పొగాకువాడు పెంచడానికి యోగ్యమైనది కాదు. చీరాల-బాపట్ల ప్రాంతంలోని భూములు ఇందుకు అనువైనవి. అందు చేత గుంటూరు, రాజమండ్రి ప్రాంతాల రైతులు చీరాల ప్రాంతం నుంచి పొగాకు నారు తెప్పించుకుంటూ ఉంటారు.

పొగాకు పంటకు చిమ్మెట పురుగులవల్లకూడా నష్టం సంభవిస్తుంది. ఇది పగలు కనిపించక, రాత్రికాలంలో పంటను ధ్వంసంచేస్తూ ఉంటుంది. అందుచేత, వీటిని నియంత్రించడం కష్టమవుతోంది. చిమ్మెట పురుగులను నియంత్రించడానికి డి. డి. టి. ఎంతో ఉపకరిస్తుందని సంస్థలో పరిశోధనలవల్ల తేలుతోంది.

విదేశాలలో పొగాకు మొలకలను త్రుంచివేసి, సిగరెట్ పొగాకు తయారు చేస్తారు. అయితే, ఇందువల్ల పొగాకు నాణ్యం తగుతుందని మన దేశపు రైతులు భావించడంవల్ల ఈ దేశంలో ఆ పద్ధతి వృద్ధిలోందలేదు. కాని, ఇలాచేయడంవల్ల, పొగాకు నాణ్యం పెరుగుతుందని రాజమండ్రి సంస్థ శాస్త్రీయ పరిశోధనలు సాగించి వ్యక్తపరిచింది.

పొగాకు మొలక పెరుగుతుంటే మొగ్గను త్రుంచడం కారణంగా ఆ తరువాతి మరికొన్ని చిన్న మొగ్గలు అక్కడక్కడ ఉద్భవించవచ్చు. ఇది వాంఛనీయం కాదు. ఇలా మొగ్గలు ఉద్భవించడగల ప్రాంతాలలో నూనె వాడితే అవి పెరగవని సంస్థ సూచించింది. దక్షిణ భారతదేశంలో పుష్కలంగా లభించే కొబ్బరినూనె ఇందుకు అత్యుత్తమమైనది.

పరుగు చేయడంలో కూడా సంస్థ మేలిరకం పద్ధతులను సిఫార్సు చేసింది. ఈ పద్ధతులను అనుసరించడంవల్ల రైతుకు ఎకరానికి 85 రూపాయల వరకూ కలసివస్తుంది. ఈ సంస్థ 'చాదమ్' అనే మరొక పొగాకు రకాన్ని ప్రవేశపెట్టింది. ఇది ఎక్కువ పండగలదనికూడా పరిశోధనల రీత్యా నిరూపించబడింది.

### పొగాకురకాలు

భారతదేశంలో అనేకరకాల పొగాకు పండుతోంది. ఆంధ్రతీరప్రాంతంలో దోరపొగాకూ, దేశవాళీ పొగాకూ, ఉత్తర గుజరాతు, దక్షిణ మహారాష్ట్ర ప్రాంతాలలో బీడీ పొగాకూ, ఉత్తర బెంగాలు, ఉత్తర బీహారులలో హుక్కా పొగాకూ పండే పొగాకూ, కోయంబత్తూరులో పండే పొగాకూ పండిస్తున్నారు. ఈ రకాల పొగాకుపంటకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించేందుకుగాను తీవ్రంగా శాస్త్రపరిశోధనలు సాగిందవలసివుంది.

### పరిశోధనాలయాలు

ఇందుకై వివిధప్రాంతాల్లో పొగాకు పరిశోధనాలయాలు నెలకొల్పబడ్డాయి. గుంటూరు (ఆంధ్ర) చేవ సందూర్ (తుదాసు), పూనా (బీహారు), దిన్‌హాటా (కూచ్ బీహారు) లలో పొగాకు పంట పరిశోధనాలయాలు నెలకొల్పబడ్డాయి. ఇంతేగాక, ఆనంద్ వద్ద, మహారాష్ట్ర ప్రాంతాలలో బీడీ పొగాకూ, ఉత్తర బెంగాలు, ఉత్తర బీహారులలో హుక్కా పొగాకూ పండే పొగాకూ, కోయంబత్తూరులో పండే పొగాకూ పండిస్తున్నారు. ఈ రకాల పొగాకుపంటకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించేందుకుగాను తీవ్రంగా శాస్త్రపరిశోధనలు సాగిందవలసివుంది.

### పరిశోధనాలయాలు

ఇందుకై వివిధప్రాంతాల్లో పొగాకు పరిశోధనాలయాలు నెలకొల్పబడ్డాయి. గుంటూరు (ఆంధ్ర) చేవ సందూర్ (తుదాసు), పూనా (బీహారు), దిన్‌హాటా (కూచ్ బీహారు) లలో పొగాకు పంట పరిశోధనాలయాలు నెలకొల్పబడ్డాయి. ఇంతేగాక, ఆనంద్ వద్ద, ఆ పైన వాటిని నాటినట్లయితే, అవి సక్రమంగా మొలకలెత్తగలవని సంస్థ సూచించింది.

విత్తు నాటినది మొదలుకొని పొగాకు పంట అనేక తెగుళ్లకు లోనవుతుంది. వీటిలో బూజు తెగులు ఒకటి. "డైథేన్" అనే రసాయనిక పదార్థాన్ని వాటి యీ తెగులును రూపుమాపవచ్చునని మొలకకూ మొలకకూ మధ్య గంధకపొడిని దట్టివట్టయితే ఇదేజాతికి చెందిన 'యూనా' తెగులు రూపుమాయగలదని కూడా సంస్థ సూచించింది.

గుంటూరు, రాజమండ్రి ప్రాంతాలలో భూమి పొగాకువాడు పెంచడానికి యోగ్యమైనది కాదు. చీరాల-బాపట్ల ప్రాంతంలోని భూములు ఇందుకు అనువైనవి. అందు చేత

పొగాకు మూలంగా భారతదేశానికి సంవత్సరానికి రూ. 12 కోట్ల విదేశీ మారకద్రవ్యం లభిస్తున్నది. ఇదిగాక రు. 81 కోట్లు పన్నులరూపంలో ప్రభుత్వానికి వస్తున్నది. 860 వేల ఎకరాలలో పొగాకు సాగవుతోంది. ఒక స్త్రీ పొగాకు ఆకును జాగ్రత్తగా తుంచుకొన్నది.



పొగాకును అమ్మకానికి ముందు పరీక్షరూపం చేస్తున్నారు.

## హైదరాబాదు ఉద్యోగులకు ఐ. ఎ. ఎస్. హోదా త్వరలోనే ఒక సంఘం నిర్ణయిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు జూలై 31: హైదరాబాదు ప్రభుత్వోద్యోగులకు ఐ. ఎ. ఎస్. హోదా యివ్వడానికి త్వరలోనే ఐ. ఎ. ఎస్. అధ్యయన నిర్ణయసంఘం హైదరాబాదు వస్తుందని ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణరావు శాసనసభలో తెలియజేశారు.

ఐ. ఎ. ఎస. ఉద్యోగుల నిర్వహించవలసిన ఉద్యోగాలను యిప్పుడు 11 మంది ఐ. ఎ. ఎస్. కొనివారు నిర్వహిస్తున్నారు. ఈ రాష్ట్రానికి ఉన్న 19 మంది ఐ. ఎ. ఎస్. ఉద్యోగుల కోటాపు, 18 గురికి ఆహోదా యివ్వడమైంది. మరో ఆరుగురికి ఆ హోదా యివ్వవలసి ఉన్నది."

### కాంగ్రెసునాయకులపై దర్యాప్తు

కమ్యూనిస్టుపాయకులు, మద్రాసు మెంబర్ దీన్, కె. గోపాలదాసు, రాజబహదూర్ గౌడ్ మొదలైనవారు, నూకల రామచంద్రారెడ్డి వగైరా నువాబూబాబాదు కాంగ్రెసు నాయకుల కార్యకలాపాలపై పంపిన విజ్ఞాపన అందినవని, యీ విషయాన్ని పడమటిరేంజి డిప్యూటి ఇన్‌స్పెక్టరు జనరల్ దర్యాప్తు చేస్తున్నారనిముఖ్యమంత్రి, మరోక సభ్యుని ప్రశ్నకు సమాధానమిచ్చారు.

## గుంటూరులో హైకోర్టు న్యాయవాదుల ప్రయత్నం

గుంటూరు, జూలై 31: ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు విషయమై ఒక నిర్ణయం చేసేందుకు, హైదరాబాదు హైకోర్టు న్యాయవాదుల సమావేశం, యీనెల 27 వ జరుగవలసి ఉండగా, గుంటూరు న్యాయవాదుల కోర్కె ప్రకారం ఆగస్టు 10 తేదీకి సమావేశాన్ని వాయిదా వేశారు.

హైదరాబాదు హైకోర్టు న్యాయవాదులను కలుసుకొని, ఆంధ్ర హైకోర్టు న్యాయవాదులు దీర్ఘ మ